కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 09, సెప్టెంబర్ 2026 16 పేజీలు





పరుగు

పుష్కర పనులు..

సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి, భూసేకరణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం, పార్కింగ్, కేశఖండనం, అన్నదానం తదితర ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.

భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి

రోడ్ల అభివృద్ధికి రూ.25 కోట్లు..

మంథని ఆలయాల అభివృద్ధికి రూ.20 కోట్లు

2లో



2లో

తెలంగాణ విద్యుత్‌కు సింగరేణి

కొండంత అండ

స్వరాష్ట్రానికే పెద్దపీట

ఆగస్టులో 40.51 లక్షల టన్నుల సరఫరా

విద్యుత్ కేంద్రాలకే 36.26 లక్షల టన్నులు

జెన్‌కోకు 20.16 లక్షల టన్నులు

రామగుండం ఎన్టీపీసీకి 7.28 లక్షల టన్నులు

గోదావరిఖని, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరిగి.. బొగ్గుకు డిమాండ్ తీవ్రమవుతున్నా సింగరేణి మాత్రం తెలంగాణ విద్యుత్ అవసరాలకే ప్రాధాన్యమిస్తోంది. ఇతర రాష్ట్రాల విద్యుత్ సంస్థలు భారీగా బొగ్గు కోరుతున్నప్పటికీ.. స్వరాష్ట్రంలోని థర్మల్ కేంద్రాలకు నిరంతర సరఫరా కొనసాగిస్తోంది. ఆగస్టులో దేశంలోని విద్యుత్ సంస్థలకు సింగరేణి 40.51 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయగా.. ఇందులో 36.26 లక్షల టన్నులు తెలంగాణ కేంద్రాలకే చేరాయి. అంటే విద్యుత్ రంగానికి పంపిన ప్రతి పది టన్నుల్లో దాదాపు తొమ్మిది టన్నులు తెలంగాణకే అందాయి.



ముందస్తు ప్రణాళిక



2లో



ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి..

పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత..

మూడు షిఫ్టుల్లో సిబ్బంది నియామకం

సెప్టెంబర్ 23, 24 తేదీల్లో నిమజ్జనం..

పీస్ కమిటీ సమావేశంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్ల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పీస్ కమిటీ సమావేశంలో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి పాల్గొని ఏర్పాట్లపై సమీక్షించారు.

బీడీ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలి



2లో

పుష్కర పనులు.. పరుగులు పెట్టాలి

సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి
రోడ్ల అభివృద్ధికి రూ.25 కోట్లు..
మంథని ఆలయాల అభివృద్ధికి రూ.20 కోట్లు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి, భూసేకరణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం, పార్కింగ్, కేశఖండనం, అన్నదానం తదితర ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.

నాలుగు నెలల్లో రోడ్ల పనులు పూర్తి.....

పుష్కరాల సందర్భంగా భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఆర్అండ్బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.25 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.పుష్కరాల సమయం సమీపించే నాటికి పనులు పూర్తికాకపోతే భక్తులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందుగానే కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. రోడ్ల అభివృద్ధి పనులను సుమారు నాలుగు నెలల్లో పూర్తి చేసేలా శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.

మంథని ఆలయాలకు రూ.20 కోట్లు.....

మంథని ఆలయాల సమూహ అభివృద్ధికి ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో మొత్తం 15 అభివృద్ధి పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. గౌతమేశ్వర, సురబాండేశ్వర, ఓంకారేశ్వర, త్రిబంధేశ్వర, మహాలక్ష్మి తదితర ఆలయాల్లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు వివరించారు.ఇప్పటికే 10 పనులకు టెండర్లు ఖరారయ్యాయని, డిజైన్లకు ఆమోదం లభించడంతో పాటు అవసరమైన పత్రాల ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. ఇక ఆలస్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పనులను వెంటనే ప్రారంభించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఆలయాల అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.

ఘాట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు.....

గోదావరి ఘాట్ల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్, కేశఖండనం, అన్నదానం వంటి సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు, వాహనాల పార్కింగ్ విషయంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడా అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను స్పష్టంగా గుర్తించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సమన్వయంతోనే విజయవంతం.....

గోదావరి పుష్కరాల ఏర్పాట్లు ఒక్క శాఖకు సంబంధించినవి కాదని.. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారాన్ని తీసుకుంటూ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పుష్కర ఘాట్లు, ఆలయాలు, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్ తదితర అన్ని అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ఏ.డీ. సుప్రియ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళిక

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి..
పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత..
మూడు షిఫ్టుల్లో సిబ్బంది నియామకం
సెప్టెంబర్ 23, 24 తేదీల్లో నిమజ్జనం..
పీస్ కమిటీ సమావేశంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్ల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం నేపథ్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి పాల్గొని ఏర్పాట్లపై సమీక్షించారు.జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మొత్తం ఐదు మున్సిపాలిటీల్లో చేపడుతున్న ఏర్పాట్లపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లను, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారిని ప్లాన్ ఆఫ్ యాక్షన్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జిల్లాలో పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకుంటున్నామని, అదే మంచి సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించాలని తెలిపారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు.పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యగణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక సంస్థలు పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీ సభ్యులు కూడా పరిశుభ్రత విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు.నిమజ్జన పాయింట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు జిల్లాలోని అన్ని నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి 108 వాహనం, పాము కాటు నివారణ మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లను, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలి నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.

స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట్ వివరాలు తెలియజేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలుగణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్‌కు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా విద్యుత్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.రూట్ మ్యాప్ ముందుగానే సిద్ధం చేయాలిగణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన రూట్లలో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని, నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్ల కొమ్మలను తొలగించాలని, ఇంటర్నెట్, టీవీ కేబుళ్లు ఇబ్బంది కలిగించకుండా ముందుగానే సరిచేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ తదితర అత్యవసర సేవల కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ప్రధానంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందుగానే జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తెలంగాణ విద్యుత్‌కు
సింగరేణి కొండంత అండ


మొదటిపేజీ తరువాయి

తెలంగాణ జెన్‌కో పరిధిలోని విద్యుత్ కేంద్రాలకు ఆగస్టులో 382 రైల్వే రేకుల ద్వారా 20.16 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేశారు. రాష్ట్ర విద్యుత్ కేంద్రాలకు పంపిన మొత్తం బొగ్గులో ఇది దాదాపు సగం. కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి 6.99 లక్షల టన్నులు, యాదాద్రికి 7.99 లక్షల టన్నులు, భూపాలపల్లి కాకతీయ థర్మల్ కేంద్రానికి 1.03 లక్షల టన్నులు, భద్రాద్రికి 4.15 లక్షల టన్నులు అందాయి.రాష్ట్ర విద్యుత్ వ్యవస్థలో కీలకమైన రామగుండం ఎన్టీపీసీ ప్లాంట్లకు ఆగస్టులో 7.28 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేశారు. ఎన్టీపీసీ తెలంగాణ ప్లాంట్‌కు మరో 4.15 లక్షల టన్నులు, సింగరేణి జైపూర్ థర్మల్ కేంద్రానికి 4.65 లక్షల టన్నులు అందించారు. విద్యుత్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఈ సరఫరాలను కొనసాగించడం ద్వారా థర్మల్ కేంద్రాల్లో ఇంధన లభ్యతకు భరోసా కల్పిస్తున్నారు.సింగరేణి బొగ్గు కోసం ఇతర రాష్ట్రాల విద్యుత్ సంస్థల నుంచి భారీగా వినతులు వస్తున్నాయి. పశ్చిమబెంగాల్‌లోని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ 10 లక్షల టన్నులు, దుర్గాపూర్ ఎన్‌టీఈసీఎల్ 12 లక్షల టన్నులు, ఎన్ఎస్‌పీసీఎల్-ఝుజ్జర్ 10 లక్షల టన్నులు, తమిళనాడులోని ఎన్‌టీఈసీఎల్ 20 లక్షల టన్నుల బొగ్గు కోరుతున్నాయి. డిమాండ్ అధికంగా ఉన్న సమయంలో ఈ సరఫరాలు సింగరేణికి మంచి వాణిజ్య అవకాశాలే. అయినా తెలంగాణ విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం ఇస్తోంది.ఒడిశాలోని నైనీ గని నుంచి వెలికితీస్తున్న బొగ్గును కూడా రాష్ట్ర విద్యుత్ కేంద్రాలకు తరలిస్తున్నారు. సింగరేణి థర్మల్, యాదాద్రి కేంద్రాలకు ఇప్పటికే ఒక్కో రైల్వే రేకు సరఫరా చేశారు. నైనీలో సుమారు 15 లక్షల టన్నుల బొగ్గు వెలికితీతకు సిద్ధంగా ఉన్నా.. రైల్వే సైడింగ్‌కు రాత్రివేళ మాత్రమే రవాణాకు అనుమతి ఉండటంతో సరఫరా పెంపునకు పరిమితులు ఎదురవుతున్నాయి.వర్షాలు తగ్గడంతో గనుల్లో ఉత్పత్తి, రవాణాను వేగవంతం చేయాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. రోజుకు 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యంగా ఏరియా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 31 నాటికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2.53 కోట్ల టన్నుల బొగ్గును రవాణా చేయగా.. అందులో 90 శాతానికిపైగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకే చేరింది.బొగ్గు ఉత్పత్తి నుంచి విద్యుత్ కేంద్రాలకు రవాణా వరకు అంతరాయం లేకుండా చూసేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఐదుగురు ప్రత్యేక అధికారులను నియమించి ఉత్పత్తి, రవాణా, రైల్వే రేకుల లభ్యత, సీహెచ్‌పీల నుంచి విద్యుత్ కేంద్రాలకు తరలింపును పర్యవేక్షిస్తున్నారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న వేళ బొగ్గు లభ్యత కీలకంగా మారింది. ఈ సమయంలో దేశవ్యాప్తంగా డిమాండ్ ఉన్నా.. సింగరేణి సరఫరాలో తెలంగాణకు దాదాపు 90 శాతం వాటా కేటాయించడం రాష్ట్ర విద్యుత్ భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్న తీరును స్పష్టం చేస్తోంది.

బీడీ కార్మికుల
సంక్షేమ పథకాలు అమలు చేయాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: బీడీ కార్మికుల సంక్షేమ పథకాలను సమర్థవం తంగా అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అంద జేశారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని యూనియన్ నాయకులు మంత్రిని కోరారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తమ ప్రభుత్వం కార్మికులు, మహిళల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఓ ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింత భూమేశ్వర్, గౌరవ అధ్యక్షుడు భూమన్న, ఉపాధ్యక్షురాలు అరుణక్క, సహ కార్యదర్శి అనురాధ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేరాల నియంత్రణలో ప్రజల అప్రమత్తత, సహకారం అత్యంత కీలకం

కిడ్నాప్ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన వారికి ఎస్పీ అభినందనలు

ఎండపల్లి ప్రభాత వార్త బీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న కిడ్నాప్ కేసును పోలీసులు కొన్ని గంటల్లోనే ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ మల్లేష్‌తో పాటు రాజారాంపల్లి గ్రామానికి చెందిన ఐతరవేణి సతీష్, పసుపులేటి ఏడుకొండలును జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం అభినందించి బహుమతులు అందజేశారు.కేసు ఛేదనలో పోలీసులకు సమాచారం అందించడం, అనుమానాస్పద కదలికలను గుర్తించడం, పోలీసులకు సహకరించడం వంటి చర్యలు నిందితులను త్వరగా గుర్తించేందుకు దోహదపడ్డాయని ఎస్పీ పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల అప్రమత్తత, సహకారం అత్యంత కీలకమని ఆయన అన్నారు.ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా ఘటనలు కనిపించినప్పుడు ప్రజలు భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా పోలీసుల సహాయం తీసుకోవాలని కోరారు.కిడ్నాప్ వంటి సున్నితమైన ఘటనల్లో ప్రజలు స్వయంగా చర్యలకు పాల్పడకుండా



పోలీసులకు సమాచారం అందిస్తే, బాధితులను సురక్షితంగా రక్షించడంతో పాటు నేరస్తులను వేగంగా పట్టుకునే అవకాశం ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు.కేసు ఛేదనలో సమన్వయంతో పనిచేసిన రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ రాజు, పోలీసు సిబ్బందిని కూడా ఎస్పీ అభినందించారు. పోలీసులకు సమాచారం అందించిన రాజారాంపల్లి గ్రామస్తుల చొరవను ప్రశంసిస్తూ, ప్రజలు-పోలీసుల సమన్వయంతోనే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.. నేరాల నియంత్రణలో ప్రజలే పోలీసులకు బలమైన భాగస్వాములు.

మెడికల్ కాలేజీలో సీటు సాధించిన నామాపూర్ విద్యార్థి



పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి సుధాకర్ శోభారాణి దంపతుల కుమారుడు అనంతసాయి నీట్‌లో 540 మార్కులు సాధించి హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో వైద్య విద్యకు సీటు పొందారు. కరీంనగర్‌లోని అల్ఫోర్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారు. అనంతసాయి వైద్య విద్యకు సీటు సాధించడంపై నామాపూర్ సర్పంచ్ చిర్రవేణి రజిత రమణాకర్, మాజీ సర్పంచ్ ఎన్ని గంటల కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉపవైద్యాధికారి తనిఖీ

పెగడపల్లి, ప్రభాతవార్త: జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మంగళవారం పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిరుమలాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔటోపేషెంట్ సేవలు, రిజిస్టర్లు, ఆసుపత్రిలోని మందుల నిల్వలను పరిశీలించారు.ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్, ఆరోగ్య సిబ్బంది సందీప్, జయశీల, జ్యోతి, మణి, లక్ష్మి, ఫార్మసిస్ట్ భాస్కర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తాత మధు ను బర్తరఫ్ చెయ్యాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి అవమానకర వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ను బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతల వైఖరిని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను ఉద్దేశించి పరుష పదజాలం ఉపయోగించడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు.తాతా మధు వ్యాఖ్యలపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన అవమానకర వ్యాఖ్యలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను



ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా గుడ్ల గంగాధర్



జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా గుడ్ల గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగులు స్థానిక కార్యాలయం లో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షులు గా కమలాకర్, రాజేశ్వరి, కోశాధికారిగా రాజశేఖర్, సహాయ కార్యదర్శులు గా ఆంజనేయులు, మోహన్, శ్రీనివాస్ లను ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులు గా దాసరి మురళి, గౌరవ సలహా దారులుగా కర్నె శ్రీనివాస్, దువ్వాక రాజేష్, పందిరి శ్రీధర్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షులు గుడ్ల గంగాధర్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అధ్యక్షునిగా ఎన్నుకొన్న నాతోటి ఉద్యోగులందరికి రుణపడి ఉంటానన్నారు. ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గంగాధర్ పేర్కొన్నారు

జగిత్యాల పట్టణ అవోప అధ్యక్షుడిగా కట్కూరి సంతోష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త ::



ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జగిత్యాల పట్టణ యూనిట్ (అవోప) అధ్యక్షు డిగా కట్కూరి సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ అవోప నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసే సమయానికి అధ్యక్ష పదవికి సంతోష్ కుమార్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇతర నామినేషన్లు ఏవీ రాకపోవ డంతో, ఎన్నికల నిబంధనల ప్రకారం ఆయన ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించి గెలుపు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ ఎన్నికల పర్వానికి ఎన్నికల అధికారులుగా పాత సుధాకర్, పిప్పరి శ్రీనివాస మూర్తి వ్యవహరించగా, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అవోప ప్రధాన కార్యదర్శి కటుకం రాజేష్ కుమార్, కోరుట్ల పట్టణ అవోప అధ్యక్షులు కోటగిరి మహేష్ లు హాజరై ప్రక్రియను పర్యవేక్షించారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పట్టణ అవోప సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ బలోపేతానికి, ఆర్యవైశ్యుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ సభ్యులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

నేరాలు-దారుణాలు



పేద కుటుంబాలకు అండగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్..

తాళ్ల ధర్మారం చిన్నారికి వైద్య సహాయంతో ఆపద లోఅండగా పరమర్శ..

బీర్పూర్ ప్రభాత వార్త : అత్యవసర సమయంలో పేద ప్రజల ఆపదను చూసి క్షణాల్లో స్పందిస్తూ, నిత్యం ప్రజాసేవలో పరితపిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక చర్యలు చేపడుతూ, పేద కుటుంబాల పాలిట ప్రత్యక్ష దైవంగా నిలుస్తున్నారు.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన గంగాదరి సుమన్ కూతురు తీవ్రమైన గుండె సమస్యతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. ఆర్థిక స్థోమత లేక శస్త్రచికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్న ఆ పేద సర్జరీకి అవసరమైన పూర్తి ప్రభుత్వ సహకారాన్ని అందించారు. అనంతరం బాధితులను నేరుగా పరామర్శించి, వైద్య ఖర్చుల విషయంలో ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. చిన్న వయసులోనే గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు అనుభవజ్ఞులైన అంతర్జాతీయ వైద్యుల పర్యవేక్షణలో అత్యాధునిక వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, చిన్నారులకు పునర్జన్మ ప్రసాదిస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సేవా దృక్పథం పట్ల తాళ్ల ధర్మారం గ్రామస్థులు మరియు ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లారీల ఇరువైపుల పార్కింగ్‌తో ... వాహన దారుల ఇబ్బందులు...



వీణవంక, ప్రభాత వార్త: రోడ్డు పైన ఇరువైపుల ఇసుక లారీల పార్కింగ్ తో . రోడ్డె క్కాలన్న ప్రజలు,వాహనదారులు బెంబేలె త్తిపోతున్న ఘటన మంగళ వారం మండలములోని కొండ పాక గ్రామములో చోటు చేసు కుంది. మండలము లోని కొండ పాక మానేరుకు రెండు ఇసుక రీచ్ లు కొనసాగు తున్నాయి.ఆగ్రామము ద్వారా నిత్యం వందలా ది లారీల రవాణ జరుగు తుంటుంది. కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరైతే రీచ్ కాంట్రాక్టర్లు న్నారో వారే లారీ ల పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, ఆ నిబంధనలు గాలి కొదిలేశారు. వీటిపై సంబంధిత రవాణ శాఖ అధికారులు, ఎం డీసీ అధికారులు పర్యవేక్షించి లారీలపై, రీచ్ ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎల్.ఐ.సి ప్రతిభ పోటీల్లో విజేతలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థను స్థాపించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలోనూ,ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా ఎల్ఐసి వారోత్సవాల్లో భాగంగా జమ్మికుంట పట్టణములోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీ పరీక్షలు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల (బాలికలు)లో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గణేష్ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఆఫీసర్ ఏల్పుల రాజేందర్ క్విజ్ మాస్టర్ గా వ్యవహరించారు. 5 రౌండ్ల లో సాగిన ఈ పోటీలలో జమ్మికుంట సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు వి.జస్వంత్,సిహెచ్.సాయి చరణ్ ప్రథమస్థానం.కాకతీయ హైస్కూల్ విద్యార్థులు వై.శ్రీకంఠసాయి,ఆర్ కౌస్తుబ్ ద్వితీయ స్థానం,విద్యోదయ విద్యార్థులు డి.అభిరూప్ లెనిన్,ఏ.రీత్విక్ లు తృతీయ స్థానం పొందారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సతీష్ కుమార్ అభినందనలు తెలియజేయగా ఈ కార్యక్రమానికి మర్రి అవినాష్ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలి..

రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

కథలాపూర్ ప్రభాతవార్త రైతులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మంగళవారం కథలాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కొడుపెల్లి గోపాల్ రెడ్డి, మల్యాల మారుతి,జలపతి రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. బీజేపీ మండల శాఖ కథలాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు



అన్నాడి జలపతి రెడ్డి,సర్పంచ్లు మల్యాల రమేష్, ధర్మపురి జెలందర్, సీనియర్ నాయకులు బద్రి సత్యం,యాటకర్ల అశోక్,పిడుగు ఆనందరెడ్డి, నరెడ్ల రవి,గడ్డం జీవన్ రెడ్డి, కథలాపూర్ మహేష్,ఆరే శివ,జిల్లా సత్యం, బొమ్మ మధు, నంద్యాడపు వెంకటేష్, రవి,వెంకటేష్,రాజేష్,గంగాధర్, బూమయ్య, రవీందర్, మహేష్, సత్యం, వెంకటేష్, రాజేష్, ప్రతాప్, సునీల్, సాయిరెడ్డి, రాజేష్, రాంసింగ్, వీరేందర్, నవీన్, గంగారెడ్డి, సురేష్, సాయి, చిన్నరాజం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్.డి పట్టా అందుకున్న డా. కాయితి వనిత

మేడిపల్లి, ప్రభాతవార్త : మండలం,లోని కల్వకోట గ్రామానికి చెందిన డా. కాయితి వనిత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్.డి పట్ట పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (స్వయంప్రతిపత్తి), ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన పూర్తి చేసిన ఆమె, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఘనంగా పీహెచ్.డి కాన్వొకేషన్ పట్టాను అందుకున్నారు. డా. కాయితి వనిత "నవల త్రి ఫేస్ మల్టీలెవెల్ ఇన్వెర్టర్ టోపీలజీ ఉసింగ్ సిక్ ఎంఓఎస్ఎఫ్ఈటిస్ ఫర్ గ్రిడ్ కనెక్టెడ్ అప్లికేషన్స్ " అనే అంశంపై విశిష్టమైన పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను సాధించారు. ఈ పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుల మార్గదర్శకత్వంలో ప్రొఫెసర్ ఎం. చక్రవర్తి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ సహ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె సాధించిన ఈ ఘన విజయం యువతకు, ముఖ్యంగా ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో ముందుకు సాగుతున్న విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఫార్మ్ పాండ్ల పనులను పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: విబిజీఆర్ఏఎంజి పథకం కింద కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలో చేపట్టిన ఫార్మ్ పాండ్ల పనులను ఎంపీడీవో సందర్శించి, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి, ఫార్మ్ పాండ్ల పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సక్రమంగా చేపట్టాలని సూచించారు. కూలీల హాజరు, పనితీరును మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బంది, కూలీలకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంజిత్ రెడ్డి, సురేష్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



మండల స్థాయి క్రీడా పోటీలలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : ఎస్జీఎఫ్ క్రీడా పోటీలలో భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో సోమవారం రోజున నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 బాలికలు కబడ్డీ ఆటలో మొదటి స్థానంలో గెలుపొంది జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల వ్యవస్థాపకులు తుమ్మనపెల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో మా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపిక అవ్వడం గర్వకారణమని వారి ప్రతిభను వెలికి తీస్తూ విద్యతో పాటు ఆట, పాటల్లో తమ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపల్ సిరికొండ గంగాధర్ పీటీలు గౌతమి, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 10న ఛలో హైదరాబాద్‌కు

కోరుట్ల, ప్రభాతవార్త :ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీజీఈజాక్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు పిలుపునిచ్చారు. టి ఆర్ టి ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రణధీర్ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం ఇకనైనా సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. 6 డీఏలు పెండింగ్‌లో ఉండటం, పీఆర్సీ అమలు ఆలస్యం కావడం, పెన్షన్ భద్రతపై ఆందోళన నెలకొనడం, ఎన్ హెచ్ ఈ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం వంటి సమస్యలు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని, ఎన్ ఎ హెచ్ ఎస్ ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యస్ టి యు రాజేష్, చిరంజీవి యూటీఎఫ్, సలీం డిటిఫ్, రాజగోపాల్ టిపిటిఫ్ , తపస్ అంజయ్య గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని నిరసన

కోరుట్ల, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాల పిలుపు మేరకు గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల బంద్ నిర్వహించారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కావడం ఆలస్యం కావడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీలైనంత తొందర ఫీజు బకాయిలు విడుదల చేయాలని కళాశాల యాజమాన్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



కోరుట్ల వార్త





హమార ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలి

కోరుట్ల అర్బన్ , ప్రభాతవార్త : భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ను కల్పిత నాయకుడని పుస్తకం రచించిన దళిత ద్రోహి హమార ప్రసాదును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి హమార ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కల్పిత నాయకుడని పుస్తకం రాయడం మనువాదులు ఆడిస్తున్న నాటకంలో భాగమేనని మండిపడ్డారు. ప్రపంచ మేధావుల్లోనే మూడవ వ్యక్తి అయినా అంబేద్కర్ పై ఇలాంటి పుస్తకాలు రాయడం సరికాదన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని పుస్తకాన్ని రద్దుపరిచి దాన్ని పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. అతనిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, ఉయ్యాల శోభన్, వనతడుపుల అంజయ్య, దుంపల రాజనర్సయ్య, బద్ది మురళి, రాస భూమయ్య, పసుల కృష్ణ ప్రసాద్, సామల వేణుగోపాల్ ,జిన్న గంగా నరసయ్య, బద్ది ఆనందం, బుర్రన్న, ఉయ్యాల శేఖర్, గంగారెడ్డి, ముత్యపు రమేష్, జంగా దేవేందర్, గంగా నరసయ్య, రాజం, ఎర్ర శంకర్, పాలెం రవి, మదనపల్లి భూమయ్య, ముత్తయ్య, తేలు కంటి గంగాధర్, మునికి పెళ్లి గంగా నరసయ్య, కొంతం గంగ రాజ్యం, మారంపల్లి భూమయ్య ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ పట్ల అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం...

ఎమ్మెల్సీ తాత మధు ను వెంటనే సస్పెండ్ చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త : స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ తాత మధు ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ తాత మధు చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ గౌరవాన్ని శాసనసభ స్పీకర్ గడ్డం మధు కుమార్ పదవి ప్రతిష్టతను కించపరిచే విధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వాక్యాలు అవమానకరమైన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన చేపట్టారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను పక్కదో పటిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లులకు మ్యాపింగ్, రవాణా, హమాలీలు, గోదాముల లభ్యత, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, నాణ్యత ధ్రువీకరణ, బోనస్, చెల్లింపులు, ఏఐ సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ధాన్యం రవాణాకు ఏర్పాటు చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వాహనం కదలికలను క్రమం తప్పకుండా ట్రాక్ చేయాలని, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రవాణా అవసరాల కోసం మాత్రమే ఆ వాహనాలను వినియోగించాలని ఆదేశించారు. వాహనాలను ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అక్టోబర్ 1, 2026న గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించనున్నారని తెలిపారు. అదే రోజు నుంచి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కానున్నందున జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచే పనిచేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలోజిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, రవాణా కాంట్రాక్టర్లు , సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: డిజిటల్ క్రాప్ సర్వేను ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. డిజిటల్ క్రాప్ సర్వే, యూరియా సరఫరా, సేంద్రియ వ్యవసాయం, పంటల సాగు విస్తీర్ణం, రైతులకు అందుతున్న వ్యవసాయ సేవలు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తమ పరిధిలో సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి, ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించాలని అన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు ఏ పంటను ఎంత విస్తీర్ణంలో సాగు చేశారనే వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో ఎలాంటి తప్పులు, పెండింగ్ లేకుండా నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతులతో నిరంతరం అందుబాటులో ఉంటూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పంటల యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ తదితర అంశాలపై సాంకేతిక సూచనలు అందించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కొడుకులు పోషించడం లేదని వృద్ధురాలి ఫిర్యాదు...

త్వరగా సమస్య పరిష్కరించాలి డిప్యూటీ ముఖ్యమంత్రి ఆదేశం

సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం శనివారం హియరింగ్ నిర్వహిస్తాం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తనను కొడుకులు పోషించడం లేదని, తనకు న్యాయం చేయాలని మెట్పల్లి పట్టణంలోని ఆరపేటకు చెందిన వృద్ధురాలు చౌటపల్లి సత్తెమ్మ సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సమాచారం అందుకున్న డిప్యూటీ ముఖ్యమంత్రి సమస్యను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను ఆదేశించారు.డిప్యూటీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సత్తెమ్మ సమస్యను సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే శనివారం సంబంధిత కుటుంబ సభ్యులను పిలిపించి హియరింగ్ నిర్వహించి, వృద్ధురాలి సమస్యను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.చౌటపల్లి సత్తెమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు మల్లేశ్, ఉశాలు, ఒక కుమార్తె ఉన్నారని, అందరికీ వివాహాలు కాగా కుమారులిద్దరూ వేర్వేరుగా నివసిస్తున్నారని తెలిపారు. సుమారు మూడేళ్ల క్రితం ఆమె భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి సత్తెమ్మ ఒంటరిగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.భర్త జీవించి ఉన్న సమయంలో ఇద్దరు కుమారులకు మూడెకరాల చొప్పున భూమిని ఇచ్చారని, సత్తెమ్మ పేరిట 2.15 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. భర్త మరణానంతరం తన పేరిట ఉన్న భూమిని కుమారులిద్దరూ సమానంగా పంచుకున్నారని, ఆ సమయంలో రూ. 2 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారని సత్తెమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే అనంతరం హామీ మేరకు పోషణ అందకపోవడంతో తన జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో అధికారులను కోరారు. వృద్ధురాలి ఫిర్యాదును సానుకూలంగా పరిశీలించి, సీనియర్ సిటిజన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం హియరింగ్ నిర్వహించి సమస్యను త్వరితగతిన

ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

జిల్లాలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యూపీహెచ్‌సీ)లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లాలోని యూపీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మంగళవారం సమగ్రత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ట్యాబ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ ఆన్‌లైన్ కార్యక్రమాలు, సేవల వివరాలు, గర్భిణీల నమోదు, టీకాల వివరాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాల పురోగతి తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఈ ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.



తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పెద్దపల్లి చిన్నారి

అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణానికి చెందిన సోమిడి షాలిని నటరాజ్ కుమార్తె చిన్నారి సోమిడి నిషిర తన ప్రతిభతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి అవార్డు అందుకుంది. శ్లోకాలు, తెలుగు, ఇంగ్లీష్ రైమ్స్, మానవ శరీర భాగాలు తదితర అంశాలను చక్కగా చెప్పినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి అవార్డును చిన్నారి నిషిరకి అందజేసి అభినందించారు. నిషిర సాధించిన ఈ విజయంపై తల్లిదండ్రులు సోమిడి షాలిని నటరాజ్, నాన్నమ్మ మహేశ్వరి, తాత అమ్మమ్మ అక్కపాక తిరుపతి మమత, హర్షం వ్యక్తం చేశారు

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఫిర్యాదు



జూలపల్లి,ప్రభాతవార్త: ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జూలపల్లి మండల అధ్యక్షులు మామిడిపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జూలపల్లి మండల ఎస్ఐకి మంగళవారం రోజున ఫిర్యాదు అందజేశారు.డా. బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు,ఆయన చిత్రాలను అభ్యంతరకరంగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టులు,ఫోటోలు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ మాజీ సర్పంచ్ కంకణాల జ్యోతిబాసు మాట్లాడుతూ, డా. అంబేద్కర్ పట్ల అవమానకరంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ప్రజల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి కాంతయ్య,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా జెంట్ సెక్రటరీ, మానుమండ్ల శ్రీనివాస్, సిపెల్లి అంజయ్య, నెరువట్ల రాజు, నెరువట్ల మహేందర్, మొదుంపల్లి ఉమాపతి, మానుమండ్ల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన డి కిరణ్...



బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం నూతన కార్య నిర్వాహణ అధికారిగా జగిత్యాల జిల్లా నల్గొండ దేవాలయం ఈఓ డి. కిరణ్ ను పూర్తిస్థాయి ఈఓ గా నియమించబడినారు.కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ ఉత్తర్వులు 7వ తేదీ ఆర్.సి నెంబర్ ఏ2/15453/2025, ప్రకారం మంగళవారం ఉదయం ప్రస్తుత ఈఓ శ్రీనివాస్ వద్ద నుండి డి కిరణ్ ఈఓగా బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతన ఈఓ డి కిరణ్ కు ఘన స్వాగతం పలికరూ. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పెద్ద సంతోష్ కుమార్, మధు కుమార్, చిన్న సంతోష్ కుమార్ మరియు ఆలయ సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పేరుతో మహిళల అవమానం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పింఛన్లు ఇప్పిస్తామని ఆశ చూపి మహిళలను పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లి అవమానించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇంటి ముట్టడికి మంగళవారం యత్నించారు. 14వ వార్డు కౌన్సిలర్ అస్లాం పర్వేజ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనతో పెద్దపల్లిలో కొంతసేపు ఉద్రిక్త నెలకొంది. మహిళలకు నెలకు రూ.2,500 పింఛన్ వస్తుందని, దరఖాస్తు చేసుకునేందుకు ఇదే చివరి తేదీ అంటూ ఆశ చూపి కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లి డ్రామాలు ఆడారని కౌన్సిలర్ అస్లాం పర్వేజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంతో మహిళలు తీవ్రంగా అవమానానికి గురయ్యారని ఆయన ఆరోపించారు. దీనికి నిరసనగా అస్లాం పర్వేజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు కలిసి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇంటి ముట్టడికి బయలుదేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ముట్టడి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అస్లాం పర్వేజ్‌కు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు
విద్యాసాగర్ రావు హౌస్ అరెస్ట్

నిరసనకు బయలుదేరుతుండగా మెట్‌పల్లి పోలీసుల నిర్బంధం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసం వద్ద చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి బయలుదేరిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావును మంగళవారం మెట్‌పల్లి పోలీసులు ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుం ట్లవిద్యాసాగర్ రావు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ఆయనను నివాసం నుంచి బయటకు వెళ్లకుండా నిర్బంధించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకోవడమేనని ఆరోపించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉందని పేర్కొన్నారు. అయితే, ఎర్రవల్లిలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే పోలీసులు బీఆర్ఎస్ నాయకులను నిర్బంధించినట్లు తెలుస్తోంది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. హౌస్ అరెస్ట్ ఘటనపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వ తీరును విమర్శించాయి.





లోక్ అదాలత్‌కి న్యాయవాదులు సహకరించాలి


సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త: ఈ నెల 12 వ తేదిన నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ కి న్యాయవాదులు సహకరించాలని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ విజ్ఞప్తి చేసారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇరు పార్టీలకు చెందిన న్యాయవాదులు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా పార్టీల మనసు మారి, రాజీ కుదుర్చుకునే అవకాశాలు పెరుగుతాయాని అన్నారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్య రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు మెడి చెల్మల సుమలత, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, ఏలేటి నరేందర్ రెడ్డి, గండ్ర ప్రవీణ్ రావు, బద్దం లక్ష్మా రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, తోగిటి రాజశేఖర్, బక్కారి రమేష్, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, జేడి సుధాకర్, పసునూరి శ్రీనివాస్, గజ భీంకర్ వెంకటేష్, తులా రాజేందర్, అలాల శంకర్, గోపి, అశోక్, సంజయ్, రజిత ఉన్నారు.

అక్షరమే ఆయుధం..

నిరక్షరాస్యతపై లయన్స్ క్లబ్ సమరం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : నిరక్షరాస్యత నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద పలువురు నిరక్షరాస్యులకు మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నిరక్షరాస్యులకు అక్షరాలపై అవగాహన కల్పించారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ చదువు ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ముత్యం రమేష్ పాల్గొన్నారు.



స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ కాంగ్రెస్ ధర్నా

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. రైసోద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాసనసభ గౌరవాన్ని కాపాడాలని, రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని నినాదా లు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శాసన సభ స్పీకర్ పదవి రాజ్యాంగ బద్ధమైన అత్యున్నత బాధ్యతల్లో ఒకటని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై అవమానకరంగా లేదా అనుచితంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించ డమేనని అన్నారు. ఈ సందర్భంగా ఎం.డి. రైసోద్దీన్ మాట్లాడుతూ..ఁరాజకీయ విమర్శలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదు. కానీ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించే వ్యాఖ్యలను మాత్రం సహించేది లేదు. రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, శాసనసభ గౌరవానికి భంగం కలిగించే చర్యలపై చట్టం తన పని తాను చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

వనమహోత్సవంలో మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : పచ్చదనం పెంపుదలకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్స వ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 2, 12, 25వ వార్డుల్లో మంగళవారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించా రు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జక్కం లక్ష్మి, సుమయ తబస్సుం, నాయకులు జావిద్, ముఖిమ్, పూదరి సుధాకర్ గౌడ్, విష్ణువర్ధన్, జక్కం బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మారు విష్ణువర్ధన్ రెడ్డి, ముజీబ్, వార్డు అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఎంపిడివో మహేందర్ రెడ్డి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, సౌకర్యాలు కల్పించబడ్డాయని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో మహేందర్ రెడ్డి అన్నారు.మండలంలోని జగ్గాసాగర్,ఒడ్డెర కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం యూనిఫామ్ లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,సర్పంచ్ పుల్ల సాయగౌడ్, పంచాయతీ కార్యదర్శి గుంటుక మమత పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త





ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త : మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన మోతే శ్రీనివాస్‌సంజన దంపతుల కుమార్తె హన్సిక ఇటీవల జరిగిన ఎంబిబిఎస్ మొదటి రౌండ్ కౌన్సెలింగ్ ఫలితాల్లో స్టేట్ మెరిట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా రేగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైద్యురాలిగ ఎదగాలనే లక్ష్యంతో, చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, క్రమశిక్షణతో, కష్టపడి చదివి సాధించిన మంచి ర్యాంక్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనమని, భవిష్యత్తులో మంచి వైద్యురాలిగ ఎదిగి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, కార్యదర్శి వినీత, పాలకవర్గ సభ్యులు కలసాని రాజన్న, కత్తి నరేష్, బాస రాజరెడ్డి, మహమ్మద్ బషీర్, జి.పి.ఒ రాములు, నాయకులు రంగు రామాగౌడ్, సురకంటి తిరుపతి రెడ్డి, బి.ఎల్.ఓ. శోభరాణి, రాజమ్మ, యం.యల్.హెచ్.పి దీప్తి, ఏ.ఎన్ యం. రాధ తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన్ని ఆచరిస్తే ధర్మమే మనల్ని రక్షిస్తుంది- శ్రీ శ్రీ శ్రీ విశోఖ తీర్థ స్వామి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : ధర్మాన్ని ఆచరిస్తే ధర్మమే మనల్ని రక్షిస్తుందని శ్రీ శ్రీ శ్రీ విశోఖ తీర్థ స్వామి పేర్కొన్నారు. మంగళవారం ఖాదీ హనుమాన్ మందిరంలో విశ్వహిందూ పరిషత్ 62వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యానంద ఆశ్రమానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ విశోఖ తీర్థ స్వామి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ఁధర్మో రక్షతి రక్షితఃఁ అని, ధర్మాన్ని మనం ఆచరిస్తే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మరక్షణకు కంకణబద్ధులై ముందుండాలని



పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తి పాటలు, భజనలు నిర్వహించాలని, అశ్లీల పాటలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకూడదని సూచించారు. విశ్వహిందూ పరిషత్‌ను 1964లో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ఆర్ఎస్ఎస్ ద్వితీయ సర్‌సంఘ్‌చాలక్ పరమ పూజనీయ శ్రీ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ (శ్రీ గురూజీ) స్థాపించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనే భూమయ్య, వీఎచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ శ్రీ మర్రి భాస్కర్, గుంటుక గంగాధర్, ముక్క నరేష్ కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలుకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు ఎంపికైన ఎకిన్ పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈ.సంజీవ రాణి కి సెప్టెంబర్ 5న జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో అవార్డుల ప్రధానోత్స వంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును జగిత్యాల జిల్లా కలెక్టర్, జగిత్యాల నియోజకవర్గ శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్, డీఈవో రాము లు సత్కరించారు.. ఈ సందర్భంగా పోపా, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలని స్థానిక పద్మశాలి కళ్యాణ భవనం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులబంధావులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు..

శాంతియుతంగా వినాయక నవరాత్రులు జరుపుకోవాలి

పోర్టల్‌లో మండపాల నమోదు తప్పనిసరి

డీజేలకు తావులేదు.. నిబంధనలు మీరితే కఠిన చర్యలు

సోషల్ మీడియాపై పోలీసుల ప్రత్యేక నిఘా

ఎస్పీ మహేష్ బి.గితే స్పష్టం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా మండపాల నిర్వాహకులు పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.గతేడాది నిమజ్జనం సందర్భంగా ఇబ్బందులు సృష్టించిన వారిపై 8 కేసులు నమోదు చేశామని, పాత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: పోర్టల్‌లో నమోదు తప్పనిసరి: జిల్లాలోని ప్రతి మండపం వివరాలను 'గణేష్ పోర్టల్-2026'లో నమోదు చేయాలి. అన్ని మండపాలకు జియో ట్యాగింగ్ చేస్తారు. ట్రాఫిక్‌కు ఆటంకం వద్దు: అత్యవసర, ప్రజా రవాణా వాహనాలకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. విగ్రహం ఎత్తు 10 అడుగులు దాటితే ముందస్తు సమాచారం తప్పనిసరి. నిర్వాహకులదే బాధ్యత: ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలి. 24 గంటలూ వాలంటీర్లు అందుబాటులో ఉండాలి. మద్యం సేవించడం, పేకాట తదితర



అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే నిర్వాహకులపై కఠిన కేసులు తప్పవు. డీజేలకు అనుమతి లేదు: శోభాయాత్ర, నిమజ్జనం, మండపాల వద్ద డీజేలను పూర్తిగా నిషేధించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 10 గంటల వరకే రెండు చిన్న బాక్సులతో కూడిన ధ్వని వ్యవస్థను వినియోగించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే డీజే ఆపరేటర్లతో పాటు నిర్వాహకులపైనా చర్యలు ఉంటాయి. సోషల్ మీడియాపై నజర్: శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినా, నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.నిమజ్జనం రోజున కేటాయించిన మార్గాల్లో వెళ్లి నిర్దేశిత సమయంలో ప్రక్రియ పూర్తి చేయాలని, మానేరు తీరంలో అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, పోలీసు సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తంగళ్ళపల్లిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ ర్యాలీ

అభివృద్ధి పథకాలతో ఫ్లకార్డులు ప్రదర్శన..

వెయ్యి రోజుల ప్రజా పాలనకు జననీరాజనం.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగెల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన పై విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. డప్పుచప్పుళ్లు,నినాదాలతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు మాట్లాడుతూ గత పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి,ప్రజా పాలనను తీసుకొచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది అని అన్నారు.వెయ్యి రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత కరెంటు గృహజ్యోతి,రూ.500 కే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,రుణమాఫీ వంటి పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించామని తెలిపారు.అంతకుముందు ఎన్నడూ



లేని విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని, అందుకే ప్రజల్లో ఈ పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో సంక్షేమం కుంటుపడిందని విమర్శించారు.అధికారం అడ్డుపెట్టుకొని పేదలను దోచుకున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు,సర్పంచులు,ఏఎంసి డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

షాద్‌నగర్‌ఎమ్మెల్యే పైపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చనిపోవాలని వ్యాఖ్యానించారంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజభీంకర్ రాజన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కేసీఆర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరంగా ఉన్నాయని, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే మాజీ సీఎం పట్ల ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలు ప్రజా శాంతికి, సామాజిక సామరస్యానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.వీడియోలు,సోషల్ మీడియా పోస్టులు పరిశీలించి ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, అలాగే ఆయన శాసనసభ సభ్యత్వం రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఈ విషయాన్ని లైట్ గా



తీసుకోకుండా సీరియస్ గా విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి వైద్య సహాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

చింతలకుంటపల్లె గ్రామానికి చెందిన జేరిపోతుల సత్తవ్వకు చికిత్స నిమిత్తం మంగళవారం 2 లక్షల ఎల్ వో సీ కుటుంబ సభ్యులకు అందించారు.అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ లో చికిత్స తీసుకుంటున్న బాధితురాలికి అండగా నిలిచి మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డికి, ఫ్యాక్స్ చైర్మన్ రమణా రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



సిరిసిల్ల వార్త



నిరుపేదలకువరం ముఖ్యమంత్రి సహాయనిధి.



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామ పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నేతలు అందజేశారు.ఈ సందర్భంగా ఆపత్కాలంలో వైద్య ఖర్చుల కోసం అండగా ఉండాలని ప్రభుత్వం ద్వారా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజు లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు,సర్ కోఆర్డి నేటర్ జలగం ప్రవీణ్ ,ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, నాయకులు మందాటి తిరుపతి, జూపల్లి రాజేశ్వరరావు ,చుక్కశేఖర్, మిరాల శ్రీనివాస్ యాదవ్,మల్లేశం ,ప్రశాంత్,భరత్,ఆత్మకూరు నాగరాజు,నక్క సురేష్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

చలో హైదరాబాద్ కు వెళ్తున్న ఆశా వర్కర్లు ముందస్తు అరెస్ట్.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం 'చలో



హైదరాబాద్' కు పిలుపునిచ్చిన నేపథ్యంలో తంగళ్ళపల్లి పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఆశా వర్కర్లు లను ముందస్తుగా అదుపులోకి తీసుకుని తంగళ్లపల్లి పీఎస్ కు తరలించారు.సమస్యలు పరిష్కరించకుండా అడ్డుకోవడం సరికాదని ఆశ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఆశాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు చర్యలు చేపట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆందోళనకు దిగారు.మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి నాయకులు యత్నించగా పోలీసులు అడ్డు కున్నారు.పోలీసులు దిష్టి బొమ్మను స్వాధీనం చేసుకుని ఆం దోళనను విరమింప జేశారు.అనంతరం పెద్దలింగాపూర్ ,అనంతారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు.అసెంబ్లీ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భవిష్యత్తు బాగుండాలంటే రాజీ మార్గమే రాజమార్గము

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త. భవిష్యత్తు బాగుండాలంటే రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మట్ట సరిత అన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సి. రత్న పద్మావతి, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత రవీంద్ర రెడ్డిల ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ లోక్ అదాలత్ ఏర్పాట్లపై ఆమె మీడియా ప్రతినిధులతో మంగళ వారం జిల్లా కోర్టు సముదాయం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయస్థానాల్లో సెప్టెంబర్ 12న మూడవ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. న్యాయస్థానాల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారం,రాజీ సామరస్యపూర్వక వాతావరణంలో త్వరితగతిన పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అత్యుత్తమ వేదిక అని పేర్కొన్నారు.రాజీ మార్గమే రాజమార్గమని,లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం,డబ్బు ఆదా కావడమే కాకుండా దీర్ఘకాలిక వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ మూడవ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి అనుకూలమైన సివిల్ కేసులు,క్రిమినల్ కేసులు,మోటార్ వాహనాల ప్రమాద క్లెయిమ్‌లు,కుటుంబ తగాదాలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.అలాగే చట్టపరంగా రాజీకి అవకాశం ఉన్న



ఏడేళ్ల వరకు శిక్ష విధించదగిన క్రిమినల్ కేసులను కూడా పరిష్కరిస్తామని చెప్పారు.లోక్ అదాలత్‌లో కేవలం ఇరుపక్షాల పరస్పర అంగీకారంతోనే నిర్ణయాలు ఉంటాయని, సమస్యలను సామరస్యంగా ముగించుకోవడానికి ఇరువర్గాలు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. తమ కేసులను లోక్ అదాలత్‌లో ఉంచుకోవాలనుకునే కక్షిదారులు వెంటనే సంబంధిత న్యాయస్థానాన్ని కానీ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థను కానీ సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సెప్టెంబర్ 12న జరిగే ఈ జాతీయ లోక్ అదాలత్‌కు హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రస్తుత ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చీటి భూపతిరావు నేతృత్వంలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు పూలబోకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భూపతిరావు మాట్లాడుతూ,పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలబడిన రోజే ఉపాధ్యాయులుగా తమకు నిజమైన గర్వకారణమని తెలిపారు. గత విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, బాసర త్రిపుల్ ఐటీ లో ఇద్దరికి సీట్లు,జేఎన్టీయూ పాలిటెక్నిక్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలే సరోజ, ఎర్రోజు అనిత,రజనీకర్ రెడ్డి,రాజేందర్,ఫిజికల్ డైరెక్టర్ కోటేశ్వరరావు,ఫక్రుద్దీన్,శరత్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ రాజు,లలిత విద్యార్థులు పాల్గొన్నారు.



అష్టోత్తర శత (108) కలశాభిషేకం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జగిత్యాల పట్టణ వాసులను 63 ఏళ్లుగా కాపాడుతున్న శ్రీ లోకమాత పోచమ్మతల్లి ఆలయ 64వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంలో 108 కలశాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ లోకమాత పోచమ్మతల్లికి భక్తుల స్వహస్తాలతో అష్టోత్తర శత (108) కలశాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి మంగళహారతులు సమర్పించారు. వేద పండితులు తిగుళ్ల విశ్వనాథ్ శర్మ, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వార్షికోత్సవ వేడుకలకు వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

బీ.ఆర్.ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ జగిత్యాలలో చేపట్టే ఆందోళన కార్యక్రమానికి బయలుదేరగా నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.జగిత్యాలకు తరలివెళ్లేందుకు సిద్ధమైన నాయకులను బీర్పూర్ పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న తమను ముందస్తుగా అరెస్టు చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని వారు మండిపడ్డారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు కాబడిన వారిలో బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గుడిసె జితేందర్ యాదవ్, మసర్తి రమేష్, చెరుపూరి సుభాష్ యాదవ్, రీక్కల ప్రభాకర్ మరియు ఇతర నాయకులు ఉన్నారు.



మట్టి విగ్రహాలనే వినియోగించాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త... ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అటానమస్, జగిత్యాలలో ఈకో క్లబ్ విభాగం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు, పర్యావరణహితమైన మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. జి. చంద్రయ్య మాట్లాడుతూ, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, మన సంప్రదాయాలను కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేసి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. జి. శ్రీలత, డా. డి. సుజాత, (ఈకో క్లబ్ కోఆర్డినేటర్),డా.వాసవి,కే. రామచంద్రం ఎస్. మల్లికార్జున్, సత్యం సునీత పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి విగ్రహాల తయారీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.







వివిధ పంటల్లో సస్యరక్షణ చర్యలు

రైతులకు డాక్టర్ విజయ్ భాస్కర్ కీలక సూచనలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోలాస, తక్కలపల్లి, గుల్లపేట, తిమ్మాపూర్,కల్లెడ తదితర గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.విజయ్ భాస్కర్ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వరి, పత్తి, పసుపు, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించి ఆయా పంటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. వరి పంటలో కాలిబాటలు తీయడం ద్వారా చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చని,కాండం తొలుచు పురుగు నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు లీటరు నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 2.0 మిలీ క్లోరిపైరిఫాస్‌తో పాటు 5 మిలీ వేపనూనె కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతిని నివారించేందుకు లీటరు నీటికి 0.5 మిలీ స్పినోటోరమ్ కలిపి పిచికారీ చేయడంతో పాటు ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే పసుపు పంటలో ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి 1 మిలీ ప్రొపికోనజోల్ మందును పిచికారీ చేయాలని రైతులకు వివరించారు.ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి మనోజ్ఞతో పాటు అభ్యుదయ రైతులు లక్ష్మణ్, నవీన్ కుమార్, ముండయ్య, సత్తన్న, రాజేష్, తిరుపతి, వెంకటయ్య, నర్సయ్య, రవి, కొమురయ్య, కమలాకర్, రాజు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహం..

జెడ్.పి.హెచ్.ఎస్ కొల్వాయి లో వేడుకగా దుస్తులు, షూల అందజేత : సర్పంచ్ రంగు లక్ష్మణ్

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న స్కూల్ యూనిఫామ్‌లు మరియు షూల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ రంగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు కలసి విద్యార్థులకు నూతన పాఠశాల దుస్తులు, బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. మారుమూల పల్లెల్లోని ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకుని సమాజంలో గొప్పగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు, వారి నిత్య అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీవ్రంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత అధిక ప్రాముఖ్యతనిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. యూనిఫామ్‌లు, షూలు అందుకున్న చిన్నారులు ఎంతో సంతోషం వ్యక్తం చేయగా, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందిస్తుండటం పట్ల గ్రామస్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యరాజ్, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న ,వార్డు మెంబర్లు శ్రీనివాస్, మల్లేశం, గంగన్న, వెంకటేష్ లు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వికలాంగ యువతిపై లైంగిక దాడిలో కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాత వార్త : మానసిక స్థితి సరిగా లేని, వైకల్యం కలిగిన ఒక యువతి పై ఆదివారం జరిగిన బలవంత లైంగిక దాడిలో యువకుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన బి కృష్ణ అనే యువకుడు సదరు యువతి ఉన్న ఇంట్లో ఎవరు లేని సమయం చూసి అక్రమంగా చొరబడి, మానసిక స్థితి సరిగా లేని, వైకల్యం కలిగిన ఆ యువతిపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడి, ఆమెతో అసభ్యంగా ప్రవర్తించినట్లు యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటన సమయంలో బాధితురాలి అరుపులు విని కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లగా, నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో వారు పేర్కొన్నట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు.బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు, నిందితుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఇదే గ్రామం లో గడిచిన నెల రోజుల వ్యవధి లోనే వికలాంగుల పై రెండు వేర్వేరు దాడి కేసులు నమోదు కావడం సర్వత్ర చర్చలకు దారి తీస్తుంది

ఈ నెల 10వ తేది వరకే

వరి సన్నరకాలకు బోనస్ ఆన్లైన్ నమోదు

వ్యవసాయ అధికారి పున్నం చందర్

చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలంలోని రైతులు సన్న రకాల వరి విత్తనాలను సాగు చేసినట్లయితే, రైతులు ప్రైవేట్ విత్తన దుకాణాల నుండి కొనుగోలు చేసినచో వారి ద్వారా ఆన్లైన్ చేయించుకోవాలి లేదా రైతులు వారి స్వంత విత్తనాలు ఉపయోగించినా, లేదా ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, సీడ్ ఫార్మ్‌ల ద్వారా పొందిన విత్తనాలు ఉపయోగించినా, సంబంధిత విత్తనాల కొనుగోలు రశీదు అందించి రైతులు తమ పంట వివరాలను దరఖాస్తు రూపంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈ ఓ)కు అందజేసి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ సోమవారం విలేకరులకు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ విధంగా వివరాలు నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం అందించే ఎకరానికి రూ 500 బోనస్‌కు అర్హులు అవుతారని అన్నారు.రైతులు వివరాలను నమోదు చేసుకోని పక్షంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కావున చిగురుమామిడి మండలంలోని సన్న రకాల వరి సాగు చేసిన రైతు సోదరులందరూ ఈ విషయాన్ని గమనించి, వ్యవసాయ శాఖకు సహకరించగలరని కోరుతున్నారు. రైతులు సన్న రకాలకు సంబంధించి ఆన్లైన్ నమోదుకు చేసుకోవటానికి గడువు ఈ నెల 10వ తేదీగా నిర్ణయించినట్లు వారు తెలిపారు.

కంటిదాన అవగాహ నర్యాలీ.

..కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:కరీంనగర్‌లోని వసన్ ఐ కేర్ హాస్పిటల్ ,వసన్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో 41వ నేషనల్ ఐ డొనేషన్ ఫోర్‌నైట్ ముగింపు సందర్భంగా కంటిదాన అవగాహన సదస్సు, ర్యాలీ మంగళవారం నిర్వహించారు.ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు అవగాహన సదస్సును నిర్వహించినట్లు పేర్కొన్నారు..కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కార్నియల్ అంధత్వాన్ని నివారించేందుకు వసన్ హాస్పిటల్ చేపట్టిన ఖిస్కాన్, ఫ్లెడ్జ్‌ఖి డ్రైవ్‌ను అభినందించారు. నేత్రదాన కుటుంబాలు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్లను మేయర్ ఘనంగా సత్కరించారు. కరీంనగర్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో కూడా కార్నియా సేకరణ కోసం 24 గంటలు టెక్నీషియన్లు అందుబాటులో



ఉంటారని తెలిపారు. డాక్టర్ మైథిలి, డాక్టర్ టి. హరిత గౌడ్, డాక్టర్ శ్రీలేఖ నేత్రదానంపై ఉన్న అపోహలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ వంశీ, డి.జి.ఎం అరవింద్, కిరణ్, హాస్పిటల్ సిబ్బంది, వివిధ ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు

నియామకాలపై విచారణ జరిపించాలి

శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ కరికే మహేష్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:శాతవాహన యూనివర్సిటీలో సరైన నోటిఫికేషన్ లేకుండా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో చేపట్టిన నియామకాలపై సమగ్ర విచారణ జరిపించాలని కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ కరికే మహేష్ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. యూనివర్సిటీ పరిధిలో ఇటీవల జరిగిన నియామకాల తీరుపై అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. నియామక ప్రక్రియలో ఎలాంటి పారదర్శకత పాటించలేదని ఆరోపించారు. రోస్టర్ విధానం, ప్రభుత్వ నిబంధనలను విస్మరించి ఇష్టానుసారంగా వ్యవహరించారని విమర్శించారు. విధులకు హాజరుకాకపోయినా కొందరు వేతనాలు పొందుతున్నారని, నిబంధనల ప్రకారం ఉండాల్సిన కనీస విద్యార్హతలు కూడా లేని వారికీ ప్రాధాన్యతనిచ్చారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. దాదాపు 36 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు తెలిపారు. ఈ నియామకాల వ్యవహారంలో జరిగిన అక్రమాలపై ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణి

చిగురుమామిడి, ప్రభాత వార్త:చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం యూనిఫామ్, షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్, షూస్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులతో మాట్లాడుతూ, ముఖ్యంగా 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి, మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.చదువు మీ జీవితానికి మంచి భవిష్యత్తును అందించే గొప్ప ఆయుధం. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించగలడు" అని పిల్లలను



ప్రోత్సహించారు.ప్రిన్సిపాల్ కు సన్మానం ముల్కనూర్ మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ కు 'శిక్షా రత్న అవార్డు-2026' పొందిన సందర్భంగా గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం సభ్యులు సురేందర్, ఇర్షాద్ అలీ, నవీన్ కుమార్, రాములు, ఆసిఫ్ అలీ, శైలజ, కవిత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ కుర్రాడి సెంచరీ సంచలనం

!హెచ్ సీ ఏ అండర్16 లీగ్‌లో చెలరేగిన ప్రేమ్ సాయి

112 బంతుల్లో 110 పరుగులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త

: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్16 లీగ్ టోర్నీలో కరీంనగర్ జిల్లా అలుగునూర్ గ్రామానికి చెందిన కుర్రాడు ప్రేమ్ సాయి సెంచరీతో మెరిశాడు.సోమవారం రాంపల్లి బేల్స్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో కేడి సీ ఏ తరపున బరిలోకి దిగిన ప్రేమ్ సాయి 112 బంతుల్లో 15 ఫోర్లతో 110 పరుగులు బాది అందరి దృష్టిని ఆకర్షించాడు.ప్రేమ్ సాయి ఆల్గునూర్ లోని అక్షర స్కూ ల్‌లో తొమ్మిదవ తరగతి చదువు తున్నాడు కేడిసీఏ బా ద్యులు,అక్షర స్కూల్ యాజమాన్యం ప్రేమ్ సాయి ని అభినదించారు. ఇదే జోరు కొన సాగిస్తే త్వరలోనే రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం ఖాయమని కోచ్ లు అంటున్నారు



గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న రంగు మోనిక

.. గంగిపల్లిలో ప్రజల సంబరాలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన పూసాల శరత్ (ఎస్ఐ), సతీమణి రంగు మోనిక కు న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా రంగు మోనిక డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రంగు మోనిక భర్త పూసాల శరత్ (ఎస్ఐ) ప్రోత్సాహంతో సతీమణి రంగు మోనిక 2015లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసి, 2016లో నల్సార్ విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్ఎం పట్టా పొందారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల సీనియర్ ప్రొఫెసర్ జి.బి. రెడ్డి పర్యవేక్షణలో "బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఇన్ హైదరాబాద్ సిటీ, ఎ లీగల్ స్టడీ అనే అంశంపై మోనిక సమర్పించిన పరిశోధనా పత్రానికి విశ్వవిద్యాలయం పీహెచ్‌డీని ప్రదానం చేసినట్లు తెలిపారు. న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ వాల ప్రదీప్ రావు, మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, శ్రీ సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు రంగు మోనికను అభినందించారు. దీంతో గంగిపల్లి గ్రామంలో పలువురు స్వీట్లు పంపిణీ చేపట్టి సంబరాలు నిర్వహించుకున్నారు. తన భర్త పూసాల శరత్ (ఎస్ఐ) ప్రోత్సాహంతో నే పీహెచ్ డి పూర్తిచేసి డాక్టరేట్ పట్టా గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడం ఎంతో గౌరవంగా ఉందని డాక్టర్. మోనిక తెలిపారు.

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్ అరెస్ట్..

మానకొండూర్, ప్రభాతవార్త:



జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావును తెల్లవారుజామున మానకొండూర్‌లోని ఆయన నివాసంలో మంగళవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే మండలంలోని బి ఆర్ ఎస్ మండల స్థాయి నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. బి ఆర్ ఎస్ నాయకులపై జరుగుతున్న అక్రమ హౌస్ అరెస్టులు, ముందస్తు అరెస్టులను జి.వి. రామకృష్ణ రావు తీవ్రంగా ఖండించారు. వివిధ పోలీస్ స్టేషన్లలో ముందస్తు నిర్బంధంలో ఉన్న నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని జివిఆర్ డిమాండ్ చేశారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అసభ్యకరమైన, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షులు దొంత కర్ణకర్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళితుల పట్ల బీఆర్ఎస్ నాయకులకు మొదటి నుంచీ చులకన భావన కొనసాగుతోందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత గౌరవం కలిగిన అసెంబ్లీ స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దళిత సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎలాంటి వ్యాఖ్యలను, చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. దళిత సమాజం ఐక్యంగా నిలబడి, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నాయకులకు ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన రాజకీయ సమాధానం చెబుతుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాశం సదికుమార్, బి. రాజమోళి, జెల్ల సంపత్, తాడెం శ్రీనివాస్, దొంత సదానందం, కొర్రి సదానందం, జంగ రాజు, బొలుమల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా..?

కొడంగల్‌లో కాదు... దమ్ముంటే హుజురాబాద్‌లో గెలువు : వొడితల ప్రణవ్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి రాజకీయ జీవితానికి పాడే కట్టే రోజు ముందుందని, దళితులంటే బిఆర్ఎస్, కౌశిక్ రెడ్డికి చిన్నచూపు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. దమ్ముంటే కొడంగల్ లో కాదు... హుజురాబాద్ లో రాజీనామా చేసి గెలవాలని కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... అసెంబ్లీ అంటే దేవాలయమని, అలాంటి దేవాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు చేసిన ప్రవర్తన సిగ్గుచేటని మండిపడ్డారు. దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో తాతా మధు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. అసెంబ్లీలో స్పీకర్ కన్నీరు పెట్టడం బాధ కలిగించిందని, సీనియర్లు అని చెప్పుకునే నాయకులు, మంత్రులుగా చేసిన వారు ఈ చర్యను ఏ విధంగా సమర్థించుకుంటారో వారి విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. మహిళలంటే గౌరవమున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోల్చుకునే స్థాయి కౌశిక్ రెడ్డిది కాదని, ఇప్పటికే ఆయన ప్రవర్తన చూసి హుజురాబాద్ ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు దళితుల ఓట్ల కోసం కపటప్రేమ చూపెడుతూ వారి సంక్షేమాన్ని అడ్డుకున్న వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ప్రణవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దళిత బంధు పథకం లబ్ధిదారులకు అందకుండా అడ్డుకున్నారని, రెండేళ్లు ఎమ్మెల్సీగా



ఉండి నిధులు ఇవ్వకుండా, ఎన్నికల్లో తమకు ఓటు వేస్తేనే పథకం అందుతుందని ఓట్ల కోసం వాడుకుని వారి కళ్లల్లో కన్నీళ్లు నింపారని విమర్శించారు. గడిచిన 1000 రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గడపకు సంక్షేమాన్ని అందజేశామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఉచిత బస్సు, సన్నబియ్యం అందజేశామన్నారు. నియోజకవర్గంలో 18 వేల నూతన రేషన్ కార్డులు, 23 వేల పేర్ల చేరికలు, ఇందిరమ్మ ఇళ్లతో 3500 ఇళ్లు ఇచ్చామన్నారు. 31,158 మంది రైతులకు 243 కోట్లతో 2 లక్షల లోపు రుణమాఫీ చేశామన్నారు. రైతు భరోసా ద్వారా 73 వేల రైతులకు 71 కోట్ల నిధులు హుజురాబాద్ లో, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్లు అందజేశామన్నారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





మా బిఆర్ఎస్ లీడర్లను కార్యకర్తలను అరెస్ట్ చేయడం దీనినీ తీవ్రంగా ఖండిస్తున్నామని మీరు ఎన్ని అరెస్టులు చేసినా లాటి దాడులు చేసిన భయపడే ప్రసక్తి లేదనీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎట్లైతే బర్గీచి కొట్లాడేమో చీమల దండగ కదిలి కేసిఆర్ పిలుపుమేరకు తెలంగాణ వచ్చుడు కేసీఆర్ చచ్చుడో ఆ రోజుల్లోనే తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తులమని మీరు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని విద్యార్థులకు నిరుద్యోగులకు కావచ్చు సబ్బంద వర్గాలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుంటే మీ గాంధీభవన్ ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగాసే హరీష్ బి ప్రశాంత్, వార్డు అధ్యక్షులు ఎండి సలీం, మల్లికార్జున్, శ్రీనివాస్ అబ్రార్ సన్నీ రాజు సిద్ధూ రమేష్ కౌశిక్ వినయ్ శివ పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు

నాయిని చెరువును పరిశీలించిన ఏసిపి మాధవి

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ (దిలీప్)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట పట్టణంలో రానున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఏసీపీ వాసంశెట్టి మాధవి, సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన అన్ని వసతులు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ అధికారులు పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, ఏసీపీ మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై, తహసిల్దార్ గడ్డం సుధాకర్, మున్సిపల్ ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఆర్ఐ శంకర్, విద్యుత్ శాఖ ఏఈ శంకరయ్య, సీఎల్ఐ మునీష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం ప్రయత్నం.. అడ్డుకున్న పోలీసులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద నిన్న కేటీఆర్ ఆధ్వర్యంలో అసెంబ్లీకి నిరసన తెలిపేందుకు ప్రతిపక్ష హోదాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళితే బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పైన అనుచితంగా ఆడ ఎమ్మెల్యేలు అని చూడకుండా ఇష్టం వచ్చినట్టుగా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్, జి అనిల్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నంలో పోలీసులకు బిఆర్ఎస్వి నాయకులు తోపులాట జరిగింది.6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చక పోగా ఈరోజు మా బిఆర్ఎస్వి నాయకులు కానీ

ఇల్లంతకుంట పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం...

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, ఇల్లంద కుంట పాఠశాలలో అక్షరాస్యత సామాజిక అభివృద్ధి అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 8వ తరగతి, 9వ తరగతి, పదవ తరగతి నుండి 120 మంది విద్యార్థులు పాల్గొనగా పదవ తరగతికి చెందిన మంకు రచన, బి. రాజేష్, వీ. శరణ్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. ఎనిమిదవ తరగతికి చెందిన పి. అక్షయ 4వ స్థానం, ఎన్. శృతి ఐదవ స్థానం, 9వ తరగతికి చెందిన టి. సూర్య తేజ ఆరోస్థానం సాధించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, సామాజిక కార్యకర్త డాక్టర్ జగదీశ్వర్, పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కొండ సత్యం, జి. అన్నపూర్ణ, కే. శంకర్, జె. రాధికారాణీ, ఏ. సురేష్, డి. ఉమాదేవి, ఎం. ఐలయ్య, సిహెచ్. రామకృష్ణ, జి. శైలజ, ఆర్. దేవేందర్, ఎం. స్రవంతి, వనిత, డి. పరమేష్, విశ్వతేజ, పాఠశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



స్పీకర్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, జమ్మికుంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొగ్గల భాస్కర్, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాతకాల అనిల్ ల ఆధ్వర్యంలో మంగళవారం తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొలుగురు సదయ్య, టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి, జమ్మికుంట కౌన్సిలర్ దిద్దె రాము, ఒగ్గ రమేష్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దొడ్డ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పార్లపల్లి నాగరాజు, జమ్మికుంట దుబ్బ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, జిల్లా కార్యదర్శి మేకమాల అశోక్, ఎన్ఎస్ఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్, బోయిని రాజ్ కుమార్, రాచపల్లి శ్రీనివాస్, పంజాల అజయ్, కొండు బిక్షపతి, రోమాల రాజ్ కుమార్, శంకర్, నరసన్న,మైస రమేష్, అనిల్, పాతకల ప్రవీణ్, గుల్లి జపానియా, రమేష్, శివ, ములుగురు సతీష్ పాల్గొన్నారు.



స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దహనం

కమలాపూర్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నిరసన

కమలాపూర్, ప్రభాత వార్త.అసెంబ్లీ సాక్షిగా దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును తక్షణమే పదవి నుంచి తొలగించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తూ కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తౌటం రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, మాట్ల రమేష్, డాక్టర్ మోటం కుమారస్వామి, విష్ణు దాస్, వంశీధర్ రావు, బొల్లం రాజిరెడ్డి, పుల్ల శ్రీనివాస్, పోడేటి భిక్షపతి, మాట్ల కళ్యాణ్, పుల్ల శోభన్, మొండెద్దుల నాగరాజు, నాంపల్లి ప్రభాకర్, మాట్ల రవీందర్, గంధసిరి అనిల్, జన్ను బిక్షపతి, గాలిబ్, నవీన్, చేరాల రోహిత్, మనీష్, తాటిపాముల రాములు, పాక చంద్రమోళి, నల్లని సురేష్, శనిగరపు రమేష్, సుభాష్, పుల్ల ఐలయ్య, సురేష్, అబ్బర వేణి అనిల్, పాక అనిల్, పల్లె సమ్మిరెడ్డి, గంధసిరి భిక్షపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మధును సస్పెండ్ చేయాలి

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



వీణవంక, ప్రభాత వార్త: దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను తీవ్రపదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ తాతా మధును సస్పెండ్ చేయాలనీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ కోరాడు. మంగళ వారం ప్రభాత వార్త తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండున్నర ఏళ్ల తర్వాత బి ఆర్ ఎస్ మీటింగుల్లో రాబోయేది బిఆర్ ఎస్ ప్రభుత్వమని కెటిఆర్ అనడం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడమే నన్నారు.

రెండు గ్రామాల సరిహద్దుల గుర్తింపు

భూ రీ సర్వేలో భాగంగా హద్దుల ఏర్పాటు



కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త: భూ రీ సర్వేలో భాగంగా కిస్టంపేట, మొట్లపల్లి గ్రామాల సరిహద్దులను అధికారులు మంగళవారం గుర్తించారు. గ్రామాల మధ్య ఉన్న సరిహద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే రికార్డులు, అందుబాటులో ఉన్న భూ వివరాలను పరిశీలించిన అనంతరం హద్దులను నిర్ధారించారు. అనంతరం గుర్తించిన ప్రాంతాల్లో సరిహద్దు హద్దులను ఏర్పాటు చేశారు.భూములకు సంబంధించిన వివరాలు, సరిహద్దులు స్పష్టంగా ఉండేలా ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల మధ్య సరిహద్దులు, భూ వివాదాలకు అవకాశం లేకుండా సర్వే ప్రకారం హద్దులను గుర్తించడం ద్వారా స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలించి, రికార్డులకు అనుగుణంగా వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు.సరిహద్దుల గుర్తింపు, హద్దుల ఏర్పాటు పనులను తహసీల్దార్ డాక్టర్ రాముడు దగ్గరుండి పర్యవేక్షించారు. సర్వే ప్రక్రియను నిబంధనల మేరకు చేపట్టాలని, గ్రామాల సరిహద్దుల విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. భూ రీ సర్వే ద్వారా భూముల వివరాలు మరింత స్పష్టంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్వే ప్రక్రియపై అధికారులు అవగాహన కల్పించారు. సర్వే సమయంలో అందుబాటులో ఉన్న భూ రికార్డులు, హద్దులకు సంబంధించిన వివరాలను పరిశీలించి ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచి తుల మనోహర్‌రావు, సర్వేయర్ రాజు, జీపీవో స్వాతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ రోడ్డు వెంటనే నిర్మించాలి



గోదావరిఖని, ప్రభాతవార్త: కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, నగర కార్యదర్శి కే.కనకరాజు డిమాండ్ చేశారు. శివాజీనగర్ శాఖ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంతాన్ని వారు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా రోడ్డు దెబ్బతిని గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలుస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రూ.800 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న ఎమ్మెల్యే, మేయర్ క్షేత్రస్థాయిలో పరిస్థితులు పరిశీలించాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ చాంబర్లు నిర్మించిన కొద్ది కాలానికే దెబ్బతినడం పనుల నాణ్యతకు నిదర్శనమన్నారు.రోడ్డు నిర్మాణంతోపాటు ధ్వంసమైన ఇతర సీసీ రోడ్లను కూడా వెంటనే పునర్నిర్మించాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌతమ్ గోవర్ధన్, తాళ్లపల్లి మల్లయ్య, రేణిగుంట్ల ప్రీతం, పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఖండన



అంతర్గాం, ప్రభాత వార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ దళిత నాయకుడు గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ అన్నారు. మంగళవారం అంత ర్గాం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి బి ఆర్ ఎస్ పార్టీ జెండాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పెండ్యాల మహేష్ మాట్లాడుతూ మాజీ సీఎం కెసిఆర్ దళిత వ్యతిరేకి అని తన దురహంకారంతో చిన్న చూపు చేస్తూ దళితులపై తన చెంచాలను ఉసిగొల్పుతాడని విమర్శించారు. ప్రజల డబ్బును జీతంగా తీసుకుంటూ ఫామ్ హౌస్ కే పరిమితమైన కెసిఆర్ ప్రతిపక్ష నాయకుడిగా పనికిరాడనీ అన్నారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి సత్తయ్య గౌడ్, ఉరిమెట్ల రాజలింగం, మడ్డి తిరుపతి గౌడ్,ఆవుల గోపాల్ యాదవ్, సర్పంచ్ లు దారవేణి సాయి కుమార్, పరమేష్,రవి కుమార్, లోకేష్, సంఘనవేణి శేఖర్,బోడకుంట సంతోష్,నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 11న జాబ్ మేళా నిర్వహణ...

జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్


పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లా ఉపాధి కార్యాలయం , టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 11వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయంలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సెప్టెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఎల్ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్, ఐసీఐసీఐ బ్యాంక్, అపోలో ఫార్మసీ సంస్థలు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని పేర్కొన్నారు. ఎల్.ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్‌లో అసెంబ్లీ ఆపరేటర్లు, ఐసీఐసీఐ బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్లు, అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్ల పోస్టులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీ.ఫార్మ్, ఎం.ఫార్మ్ ఇతర సంబంధిత విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.18,000 నుంచి రూ.25,000 వరకు వేతనం లభిస్తుందని, ఉద్యోగ నియామక ప్రదేశాలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉంటాయని పేర్కొన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్ రెండు కాపీలు, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువపత్రం ఉన్నట్లయితే దానితో జాబ్ మేళాకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9182117078, 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సామ్రాజ్య వాదులకు కొమ్ము కాస్తున్న మోడీ సర్కార్...

అంతర్గాం, ప్రభాత వార్త : నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్రం ప్రభుత్వం సామ్రాజ్య వాదుల కొమ్ము కాస్తూ కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను అవాలంబి స్తున్నదని సిపిఎం జిల్లా నాయకుడు ఎం రామాచారి అన్నారు. కనీస వేతనాల కమిటీ లో సి ఐ టి యూ కు ప్రాతినిత్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రామగుండం రైల్వే స్టేషన్ ఎదుట రైల్వే కాంట్రాక్టు కార్మికులతో కలిసి నిరసన తెలిపి ఈ మేరకు మాట్లాడారు.కనీస వేతనాల కమిటీ లో సి. ఐ. టీ. యూ., ఏ ఐ టి యూ సి,ఐ ఎన్ టి యూ సి లకు ప్రాతినిత్యం కల్పించక పోవడం శోచనీయం అన్నారు. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.కార్మికుల కనీస వేతనం 26 వెయ్యి లుగా నిర్ణయించి పెండింగ్ జీ వో లను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సీ ఐ టి యూ జిల్లా నాయకుడు భిక్షపతి,రైల్వే కార్మికులు ఎండీ యాసీన్, తిరుపతి, మల్లేష్, కృష్ణ, ప్రమీల పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



పెద్దమ్మతల్లి ఆలయానికి ఎల్ఈడీ బోర్డు ఏర్పాటు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయానికి పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఎల్ఈడీ బోర్డును ఏర్పాటు చేశారు. ఆలయానికి ఎల్ఈడీ బోర్డు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లె ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సభ్యులతో కలిసి జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేత్రదానంలో ఓదెల ఆదర్శం : సీఐ

ఓదెల,ప్రభాతవార్త: 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో సదాశయ



ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలో అత్యధికంగా 280 నేత్రదానాలు, 5 అవయవ దానాలు, 4 శరీర దానాలు చేసి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్సై సనత్ రెడ్డి నేత్రదాన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సీఐ రంజిత్ రావు స్వయంగా నేత్రదానానికి అంగీకరిస్తూ సంబంధిత విల్‌ఫామ్ (సంకల్ప పత్రం)ను నిర్వాహకులకు అందజేశారు. నేత్రదానానికి స్వయంగా ముందుకు వచ్చి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మరో వ్యక్తికి చూపునిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అన్నారు. సమాజంలో నేత్రదానంపై మరింత విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి, ఫౌండేషన్ టీం సభ్యులు క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, వేణు సారంగం తదితరులు పాల్గొన్నారు.

పిట్టల ఎల్లయ్యపల్లెలో ఉచిత వైద్య శిబిరం.



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం లోని పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో మెడికవర్ హాస్పిటల్, కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు ఈ శిబిరంలో గ్రామ కార్యదర్శి అమూల్య, వార్డు సభ్యులు కందుల అనిత, పిట్టల శార ద, మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధి రాకేష్, వైద్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

చొప్పదండిలో మహా ధర్నా కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పట్ల బి ఆర్ ఎస్ నేతలు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్ టి ఆర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో మహా ధర్నా నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి స్పీకర్ పై ఇష్టారీతిన మాట్లాడిన ఎంఎల్సి తాతా మధును పదవి నుండి పూర్తిగా తీసివేయాలని ప్రతి పక్ష నాయకుడు బిఆర్ఎస్పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు తెలపాలని ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నిరసనలు తెలిపి అనంతరం ఏం ఎల్ సి తాత మధు పై ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని చొప్పదండి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్



పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న, మునిగాల చందు, మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ పాలక వర్గం, సింగిల్ విండో పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలక వర్గం,ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు దారుణం

అనర్హుడిగా ప్రకటించాలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరి మహేష్ డిమాండ్

చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన నీచమైన, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండి స్తున్నామని చొప్పదండి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరి మహేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన పవిత్ర పీఠంపై ఆసీనులై ఉన్న దళిత బిడ్డ అయిన స్పీకర్ పై దొరల గడీ బానిస ఎమ్మెల్సీ తాతా మధు ఇష్టానుసారంగా నోరుపారేసుకోవడం బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరికి, అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో దళిత నాయకత్వం ఎదుగుతుంటే చూసి ఓర్వలేక రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడటం బీఆర్ఎస్ సంస్కారహీనతకు పరాకాష్ట అని అన్నారు. స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడటం అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నామని, ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సభా ప్రాంగణంలో సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానిస్తూ మాట్లాడటం తీవ్రమైన నేరమని, ఇది కేవలం దళితులకు కాదు 4 కోట్ల ప్రజల ఆత్మగౌ రవానికి జరిగిన అవమానమని, తెలంగాణ చరిత్రలో ఇది చీకటి రోజని అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభల్లోనూ ఇలాంటి హేయమైన సంఘటన జరగలేదని పేర్కొన్నారు. సభా మర్యాదను కించపరిచిన ఎమ్మెల్సీ తాతా మధును వెంట నే అనర్హుడిగా ప్రకటించాలని, అసెంబ్లీకి రాకుండా ప్రోత్సహించిన ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని చొప్పదండి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరి మహేష్ డిమాండ్ చేశారు.



మల్యాలలో ఓపెన్ ఇంటర్ సెంటర్ ప్రారంభం

మల్యాల, ప్రభాతవార్త : మల్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్ తో పాటు ఓపెన్ ఇంటర్ సెంటర్ కూడా మంజూర అయిందని కోఆర్డినేటర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు, చదువుకు దూరమై, మధ్యలో మానేసిన వారు ఓపెన్ పాఠశాల విద్య ద్వారా పదవ తరగతితోపాటు ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకోవచ్చని తెలిపా రు, ఆసక్తి గలవారు ఈనెల 15లోగా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని అట్టి ధ్రువీకరణ పత్రాలను జడ్పీ హైస్కూల్ లో అందజేయాలన్నారు, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9948030412 లో సంప్రదించాలని కోరారు,

మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

రామడుగు, ప్రభాతవార్త శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి ప్రతిష్ఠను కించపరిచే విధంగా బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, వ్యాఖ్యలకు నిరసనగా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు బీఆరెస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్సీ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కడే శంకర్ యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్, సర్పంచులు. గుమ్మడి

దళితులను అవమానించడం బిఆర్ఎస్ నైజం

కాంగ్రెస్ దళిత నేత అజయ్

చొప్పదండి,ప్రభాతవార్త: దళిత బిడ్డ తెలం గాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన, చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమై నవని అని కాంగ్రెస్ నేత వడ్లూరి అజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సౌమ్యుడు, అందరి పట్ల ఎంతో గౌరవ మర్యాదలతో వ్యవహరిం చే స్పీకర్ గారిపై అసభ్య, అనుచిత పదాలతో దూషించడం ఎవరు నేర్పిన సంస్కృతి? అని ప్రశ్నించారు. వారి తల్లిని కూడా ఉద్దేశించి దూషించడం దుర్మార్గమని, అహంకారంతో మాట్లాడాడని పేర్కొన్నారు. దళితుడైన స్పీకర్ పై ఇంతటి వివక్ష, అసభ్య పదజాలం వాడుతారా..? ఒకప్పుడు కారంచేడు లాంటి దుర్మార్గలకు కారణమైన వారసుడే ఈ తాతా మధు అని, ఎం ఎల్ సి తాతా మధుపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయ కుడిపై ఉందని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.



శాసనసభ స్పీకర్ ను అవమానించిన తాత మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్

గంగాధర,ప్రభాతవార్త: అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ అన్నా రు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ... స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వాక్యలు ప్రజల్లో తప్పుడు సంకేతలు తీసుకెళ్తున్నాయని పేర్కొన్నారు .ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,ప్రధాన కార్యదర్శి రొమాల రమేష్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షు లు ముద్దం నగేష్, సర్పం చ్లు వేముల భాస్కర్, లింగాల లింగయ్య, బాసవేని శ్రీనివాస్, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, కోలేపాక కవిత మల్లేశం,గుండవేని మమత తిరుపతి,ఆరే తేజ శ్రీ రాజశేఖర్,దానే అనసూర్య ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల భాస్కర్, బైరిశెట్టి సంపత్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



హకీంపేట్ వద్ద మాజీ మంత్రి.. ఎమ్మెల్యేల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు అండగా ఉంటారు

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఫైర్



చొప్పదండి,ప్రభాతవార్త: కాంగ్రెస్ నేతలకు పోలీసుల ఎస్కార్ట్ ఇచ్చి కేసీఆర్ ఇంటిపై దాడికి పంపుతారా? అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ కి రక్షణగా వెళ్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీ లను, అక్రమం గా అరెస్ట్ చేసిన పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. అసలు ఈ రాష్ట్రంలో ప్రజాస్వా మ్యం ఉందా అని ఆందోళన వ్యక్తం చేస్తూ, నిన్నటికి నిన్న మహిళా ఎమ్మెల్యే లను అవమా నపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ ఇంటిపైకే దాడికి కాంగ్రెస్ ప్రభుత్వ సిగ్గుమాలి నగా చర్యగా అభివర్ణిం చారు. ఈ అప్రజాస్వామిక చర్యలను, దాడులను నువ్వు సమర్థిస్తావా? మీరు ప్రజలకు ఇచ్చిన ఏడవ గ్యారెంటీ ఇదేనా? దీనికి సమాధానం చెప్పాలని, అన్నారు. తన ఎమ్మెల్యేలతో కేసీఆర్ ని తిట్టిస్తున్నాడు, దాడులు చేయిస్తున్నాడు. రేవంత్ రెడ్డి, అసలు నువ్వు కూర్చున్న ఆ ముఖ్యమంత్రి కుర్చీ కేసీఆర్ పెట్టిన భిక్ష అది గుర్తు పెట్టుకో వాలని హితవు పలికారు. కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడి తెలం గాణ సాధించక పోతే, ఇవాళ నీకు ఈ ముఖ్యమంత్రి పదవి ఎక్కడిది? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇంటిపై చేసిన ఈ దాడిని తెలంగాణ సమాజం, బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, దీనికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు.

స్పీకర్‌పై అవమానం పట్ల పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

మల్యాల, ప్రభాతవార్త; అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సంఘటన లో తాతా మధు పై కఠిన చర్యలు తీసుకోవాలని మల్యాల మండలం కాంగ్రెస్ శ్రేణులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, మంగళవారం మండలం పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివా స్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి, తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి అక్కడనుండి భారీ ర్యాలీతో పోలీస్ స్టేషన్ కు వెళ్లి తాతా మధు పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీ దళిత పట్ల మొదట నుండి వివక్షత చూపుతోందని, దళిత ముఖ్యమంత్రి , ఎస్సీలకు మూడెకరాల భూమి, దళిత బంధు వంటి హామీలను నెరవేర్చకుండా దళితులను నిర్లక్ష్యం చేశారన్నారు, తెలంగాణలో దళితులకు కాంగ్రెస్ పార్టీ నిబద్ధత తో కట్టుబడి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి , అసెంబ్లీ స్పీకర్ వంటి ఉన్నత పదవులను భర్తీ చేయడమే కాకుండా, ఎస్సీ ల వర్గీకరణ చేసి దళితుల హక్కుల కోసం కాంగ్రెస్ గలమెత్తుతుందన్నారు, దళిత నాయకులు కార్యక ర్తల ఆత్మ గౌరవాన్ని కాంగ్రెస్ కాపాడుతుందన్నారు, అసెంబ్లీ స్పీకర్ పై జరిగిన అవమానకర సంఘటన తీవ్రంగా ఖండిస్తున్నట్లు, స్పీకర్ పై దూష ణకు పాల్పడిన మదు పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, కార్యక్రమంలో పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకు లు పాల్గొన్నారు



కాంగ్రెస్ అరాచక పాలనకు ప్రజలే చరమగీతం పాడాలి: చల్మెడ

వేములవాడ ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆరోపించారు. కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని,రాక్షస పాలనగా మారిందని విమర్శించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 మంది మహిళలు, మహిళా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పద్మశాలి భవన్ నుంచి ప్రధాన వీధుల మీదుగా ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించిన అనంతరం చల్మెడ లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం



అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్.. ప్రజా వ్యతిరేక పాలన నశించాలి అంటూ నినాదాలు చేశారు. ప్రజల గొంతును అణచివేయాలని ప్రయత్నిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని చల్మెడ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, మహిళా కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో కాంట్రాక్ట్ డే వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:

అగ్రహారంలోని ఎస్ఆర్ఐటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో కాంట్రాక్ట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అడ్వాన్స్‌డ్ సిమెంట్ టెక్నికల్ హెడ్ డాక్టర్ దివాకర్, కమారెడ్డి డిప్యూటీ టెక్నికల్ హెడ్ రవికాంత్, సిరిసిల్ల టెక్నికల్ హెడ్ కుమార్ పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. సిమెంట్ నిర్మాణ రంగంలో నాణ్యత, ఆధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాల ప్రాధాన్యతను వివరించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు, నమూనాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశ్రమల పనితీరు, సాంకేతిక పరిజ్ఞానంపై విలువైన




అవగాహన లభించిందని నిర్వాహకులు తెలిపారు

యూరియా సెగ.. పత్తి రైతు విలవి!

:కష్టతరంగా మారిన బుకింగ్:

వేములవాడ రూరల్‌లో అల్లాడుతున్న పత్తి రైతులు

:వేములవాడ రూరల్ మండలంలోపత్తి రైతులకు యూరియా కొరత తీవ్ర శాపంగా మారింది. పత్తి పంటకు ఎరువులు వేయాల్సిన అత్యంత కీలకమైన సమయం ఇది. అయితే, మార్కెట్లో యూరియా లభ్యత లేకపోవడంతో పాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డిజిటల్ లేదా యాప్ ఆధారిత బుకింగ్ ప్రక్రియ రైతులకు ఊరటనివ్వాల్సింది పోయి మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతోంది.సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు మరియు అవగాహన లేమి కారణంగా రైతులు గంటల తరబడి, కొన్నిసార్లు రోజుమొత్తం కేవలం ఒక బస్తా యూరియా బుకింగ్ కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకవైపు పొలాల్లో పనులు నిలిచిపోతుంటే, మరోవైపు యూరియా కోసం నిరంతరం క్యూలైన్లలో నిలబడటం వల్ల అటు సమయం, ఇటు కూలీల ఖర్చులు వృథా అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చే



తరుణంలో ఈ ఎరువుల కొరత తమనునిలువునా ముంచుతుందని ఆందోళన చెందుతున్నారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, తగినంత యూరియా నిల్వలను స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు డీలర్ల వద్ద అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా, గందరగోళంగా మారిన ప్రస్తుత బుకింగ్ విధానాన్ని సరళతరం చేసి, ప్రతి రైతుకు సులభంగా ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బోయిన్ పల్లి ఆదర్శ పాఠశాలలో అక్షరాస్యత పై అవగాహన సదస్సు

ప్రిన్సిపాల్ రఘునాథ్

బోయిన్ పల్లి ప్రభాతవార్త

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని బోయిన్ పల్లి మండల ఆదర్శ పాఠశాలలో అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సులో ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ మాట్లాడుతూ విద్య ప్రతి మనిషినీ పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతుందని ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మారినప్పుడే దేశం ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తుందని తెలిపారు టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ ప్రపంచంలో విద్యార్థులందరూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, రోబోటిక్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిశోధనలు చేయాలని ప్రభుత్వం కల్పిస్తున్న ల్యాబ్లు ఆన్లైన్ కోచింగ్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్



స్కూల్ విద్యార్థులకు క్విజ్, ఎస్సే రైటింగ్, ఎలొక్యూషన్, రంగోలి కాంపిటిషన్స్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ కల్చరల్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం లోని దేశాయిపల్లి గ్రామంలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించిన ఉపాధ్యాయుల కు గ్రామ పంచాయతీ పాలకవర్గం పాఠశాల పాలకవర్గంతో కలిసి సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో గాను మంచి విద్యను అందిస్తుండడం వల్లనే ఈ అవార్డు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే



చదువుకునే విధంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పాఠశాల పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలి



బోయిన్ పల్లి ప్రభాతవార్త బోయిన్ పల్లి మండలం లోని బోయిన్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు బోయిన్ పల్లి మండల రెవెన్యూ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో బోయిన్ పల్లి కి కొదురుపాక కు ప్రత్యేకంగా సహకార సంఘం ఉండేవి అని కానీ కొన్ని సంవత్సరాల క్రితం కొదురుపాక నిరోజిపల్లి వరద వెల్లి లను కలిపి బోయిన్పల్లి సెక్టార్కు అన్యాయం చేస్తున్నారని రుణాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు తక్షణమే బోయిన్ పల్లి నుండి కొదురుపాక నిలోజిపల్లి వరద వల్లిలను వేరుచేసి వాటికి ప్రత్యేకమైన సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి పులి లక్ష్మీ పతి గౌడ్, నాయకులు సంభ లక్ష్మీ రాజ్యం, వార్డు సభ్యుల అతికం రాజశేఖర్ గౌడ్, నాయకులు రజినీకాంత్ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్ గౌడ్ , దయ్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాతా మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం.. అనంతరం దిష్టిబొమ్మ దహనంపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కాపాడాలని డిమాండ్



బోయిన్ పల్లి ప్రభాతవార్త తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత తాతా మధు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, అనంతరం తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ అధ్యక్షులు కూస రవీందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్,మండల అధ్యక్షులు సువీన్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విమర్శలకు అవకాశం ఉన్నప్పటికీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని కోరారు. అనంతరం తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.తర్వాత కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తాతా మధు చేసిన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధ పదవుల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ నాయకులు హుందాగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీ పతి గౌడ్, బోయిన్ పల్లి గ్రామ సర్పంచ్ నల్ల మోహన్ ,దుండ్రపల్లి గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య ,జిల్లా నాయకులు నాగుల వంశీ గౌడ్ ,శ్రీనివాస్,దయ్యాల రాజశేఖర్,మెరుపుల మహేష్ గౌడ్,సుదర్శన్ , వెంకటేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదోనికి అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్



మంథని రూరల్ ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నడుస్తూ వారికి సొంత ఇంటి కల నెరవేరుస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. సోమవారం మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఇందిరమ్మ ఇంటి ద్వారా సొంత ఇంటి కల నెరవేర్చుకోని గృహప్రవేశం చేయగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో బిట్టుపల్లి లో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేశారని అన్నారు.ఈ సందర్భంగా మహేందర్ లావణ్యను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఇది ప్రజా ప్రభుత్వం, నిరుపేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంతానికి ఎన్నో నిధులు తీసుకువస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి రాత్రింబవళ్లు దుద్దిల్ల సోదరులు కష్టపడుతున్నారని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడ కూడా ఒక రూపాయి లంచం ఇవ్వకూడదని మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే క్యాంపు కార్యాలయంలో గాని నేరుగా తనకు ఫోన్ చేసి కూడా సంప్రదించవచ్చు అని అన్నారు. ప్రజలందరూ చెప్పుడు మాటలు వినొద్దని మంత్రి శ్రీధర్ బాబు కు అండగా ప్రతి ఒక్కరు నిలబడాలని రానున్న రోజులలో మరింత అభివృద్ధితో మంథని దూసుకెళ్తుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి కుటుంబ సభ్యులు అడుగుపెట్టి మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు మరియు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆకుల కిరణ్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్, ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, పోగుల సాగర్, వేముల సతీష్, సందీప్ పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

అంధత్వ నివారణే లయన్స్ క్లబ్ లక్ష్యం– డా. శరణ్య యాదవ్

రామగిరి ప్రభాతవార్త గ్రామీణ ప్రాంతాల్లో అందత్వ నివారణకే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శరణ్య యాదవ్ అన్నారు. మంగళవారం రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సెంటనరీ కాలనీ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ శిబిరంలో డా. శరణ్య యాదవ్, టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 28 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు దాదాపు 650 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలను ఉచితంగా అందించామని తెలిపారు. అలాగే ఇట్టి అవకాశం కల్పించిన రేకుర్తి హాస్పటల్ చైర్మన్ ప్రకాష్ హుల్ల ,వైస్ చైర్మన్ చిదుర సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపంచా యతీ పాలకవర్గం లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శరణ్య యాదవ్ తో పాటు క్లబ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్, మోలుమూరి శ్రీనివాస్ పటేల్, ఐ విజన్ ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు పటేల్, పరంకుశం శ్రీనివాస్ చారి, గ్రామ కార్యదర్శి సునీల్, ఉప సర్పంచ్ రజిత రాంచందర్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పనితీరుకే ఉత్తమ అవార్డు

రామగిరి ప్రభాతవార్త ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల పనితీరికే జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు వచ్చిందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు,రామగిరి ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి అన్నారు. రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాం నగర్ సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు మారపల్లి ఈశ్వరుని మంగళవారం ఘనంగా సన్మానించారు. రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి ఎంతో సేవలు అందించారని వారు కొనియాడారు. సమాజంలో ఎవరి వృత్తిలో వారు తగినంతగా పనిచేస్తే దాని ఫలితం ఇలా అవార్డు రూపంలో ఉంటుందన్నారు. ప్రతి నిత్యం ఈ పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ గా తమ వంతు సహకారం అందిస్తామని పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రాపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్ బత్తిని ప్రశాంత్,పున్నం మనితేజ, సెక్రెటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు భోగే సతీష్, అమరగొండ శ్రీనివాస్, సుంచుల సుధాకర్,పిట్ల శేఖర్ పాల్గొన్నారు.



స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుషిత వాక్యాల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్



రామగిరి ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తొలి రోజు సమావేశాల్ని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా బీ ఆర్ ఎస్ నాయకులు సభలోకి ప్రవేశించేందుకు టీ షర్ట్ ప్లకార్డులతో రావడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాతా మధు అనే ఎమ్మెల్సీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై తీవ్రమైన పదజాలంతో వ్యవహరిం చడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నట్లు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ గాండ్ల మోహన్ అన్నారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గతంలో అనేకసార్లు దళితులపై అనేక సందర్భాలలో వారి అధిపత్యాన్ని చలాయిం చడాన్ని మూడడం జరిగిందని డిప్యూటీ సీఎం గా ఉన్న రాజయ్య ఏ తప్పు లేకున్నా బర్తేఆఫ్ చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనని అలాగే కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్న సమయంలో మరొక నాయకుడు కడియం శ్రీహరిని అదేవిధంగా అనేకమంది దళితులను అవమానించిందనీ అందరికీ తెలిసిన విషయమేనని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఒక్కరికి కూడా న్యాయం జరగలేదని ఊకదంపుడు పథకాలు తప్ప పేదలకు నిజమైన అభివృద్ధి ఎక్కడ జరగలేదని కేటీఆర్ ,హరీష్ రావు బిఆర్ఎస్ ప్రభుత్వం అనేకమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నా రని ఇంకా వారు విద్యార్థులకు రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మేలు జరుగుతుందని మాట్లాడం హాస్యాస్పదంగా ఉందని దయ్యాలు వేదాలు వల్లించినట్లు వారు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు తెలంగాణ ప్రజలు బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టి గెలిపించుకున్నారని ఇకనైనా బి.ఆర్.ఎస్ నాయకులు మంద బుద్ధితో కాకుండా మంచి ఆలోచనలతో వారు ఉండాలని ఆయన హితువు పలికారు

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం గ్రామంలో ఇటీవల తాడవేన రాజయ్య, అనవెన రాజమ్మ, చిగురు నరసయ్య అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండలం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం పరామర్శించారు. మంగళవారం వారి ఇండ్లకు వెళ్లి ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించా రు. మోకాలుకు ఆపరేషన్ చికిత్స చేయించు కున్న గుర్రం వరలక్ష్మీ, పేయ్యల రాధమ్మలను పరామర్శించి, వారు త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, తాటిపాముల వకుళారాణి శంకర్, వార్డు సభ్యులు మేదరి శేఖర్, కుక్కల చంద్రమోళి, మల్యాల లక్ష్మీ దేవేందర్, గ్రామ శాఖ కార్యదర్శి గుడి రాములు, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపెల్లి సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం సంపత్, కె.వి చారి, చల్ల సదయ్య, యూత్ సభ్యులు ఆకుల రాము, తాడవేన సంతోష్, తంగెళ్ల దేవేందర్, మేడి శ్రీధర్, కుక్కల ప్రశాంత్, ఆకుల అజయ్, చిరంజీవి తదితరులున్నారు.

మంథని వార్త

బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం



రామగిరి ప్రభాతవార్త రామగుండం3 ఏరియా లోని ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ నందు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ కొత్తగూడెం ఏరియా లోని వి.కె.ఉపరితల గని (ఓ.సి) కి ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బదిలీ పై వెళ్తున్న జి.శంకర్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, వివిధ విభాగాల అధిపతులు మంగళ వారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీ యమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, బి.సుదర్శనం, కె.ఐలయ్య , సి.జె. సురేఖ, రవికుమార్, ఆర్.రాజేశ్వరి, ఆసిఫ్ యాసిన్, జ్ఞానసంబంధన్, కోల శ్రీనివాస్, మేఘన,డివై పియం ఎన్. వంశీధర్, పాల్గొన్నారు.

అర్హులైన బీసీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు కమిషనర్ మనోహర్



మంథని ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం ద్వారా అర్హులైన వెనుకబడిన తరగ తుల కు (బీసీ) చెందిన మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు మంథని మున్సిపల్ కమిషన్ మనోహర్ తెలిపారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్/చైర్మన్ (బి సీసీ డిడి) కోయ శ్రీ హర్ష, సెప్టెంబర్ 2 న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా పేద, నిరుద్యోగ అర్హత కలిగిన బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు వారి ఆర్థిక స్వావలంబనను పెంపొందించడం, ఆదాయ అవకాశా లను విస్తరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్, వయస్సు ధ్రువీకరణ పత్రం, టైలరింగ్ నైపుణ్య ధ్రువీకరణ వంటి పత్రాలను పరిశీలించనున్నారు.

నాగేపల్లి శ్రీ అభయాం జనేయ స్వామి దేవాలయం లో అన్నదానం

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మంగళవారం సందర్భం గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకుని మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఎల్లే రామ్మూర్తి, కొండవేన ప్రభాకర్, మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, గద్దల శంకర్, మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ భక్తులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ తీరుపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

రాజారాం పల్లిలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం.. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

ఎండపల్లి ప్రభాతవార్త ఎండపల్లి మండలంలోని రాజారంపల్లి గ్రామంలో వివేకానంద విగ్రహం కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉండి స్పీకర్ పై వారి మాతృమూర్తి పై అసభ్య పదజాలాన్ని వాడడం అంటే అలాంటి వారు బాధ్యతాయుతమైన పదవిలో ఉండడానికి అర్హులు కాదని వెంటనే ఆయనను పదవి నుండి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మాతృమూర్తి పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి భారాస పార్టీ మద్దతు ఇస్తుందని ఇలాంటి దుర్మార్గమైన వ్యక్తులకు ఆశ్రయం ఇస్తూ వారికి మద్దతు ఇవ్వడం పట్ల భారాస పార్టీ అధినేత కేసీఆర్ బహిరంగంగా యావత్ తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణలు తెలపాలని డిమాండి చేశారు.ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్,సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం , సూరారం కోడిపల్లి కొమురమ్మ శ్రీనివాస్, పడిదం లావణ్య మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్,గెల్లు శ్రీనివాస్,వడ్కాపూర్ రవి,మంథని లచ్చయ్య, రవీందర్, రాకేష్ ,రఘు, దిలీప్ , సంతోష్, మహేష్, అఫ్రోజ్, మల్లేష్, అశోక్, రాజయ్య,రవి,యువజన నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని బీఆర్ఎస్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్సీ తాత మధును భర్తరఫ్ చేయాలి

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

పెగడపల్లి, ప్రభాతవార్త: శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ పెగడపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి, తాత మధుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దళిత స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దళిత సమాజాన్ని కించపరిచే చర్యగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. తాత మధును వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, సర్పంచులు కాస వేణి కుమార్, ఇస్లావత్ రమేష్ నాయక్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, ఏ లగొండ కృష్ణ హరి,శ్రీనివాస్, మల్లారెడ్డి, మల్లయ్య, సుధాకర్ రెడ్డి, రాజు, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్,మన్నె గంగరాజు, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, ఉపసర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దీకొండ మహేందర్ పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

ధర్మపురి, ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వాఖ్యాల పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి, కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆవిర్భావం నుంచి దళితుల పట్ల అవమానకర వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు.అసెంబ్లీ స్పీకర్ పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై చట్టపరమైన చర్యలు తీసుకుని, శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించి తాతా మధుపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలపై కేటీఆర్, హరీష్ రావు పోలీసులకు, మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు చీపిరిశెట్టి రాజ్, వేముల రాజేష్, జక్కు రవీందర్,కుంట సుధాకర్,సంగ నర్సింలు, తిరుపతి, పాల్గొన్నారు.





విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ మంగళవారం ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు అందజేసి, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాదాసు సులోచన, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

బస్సు ట్రిప్పులు పునరుద్ధరించాలని వినతి



పెగడపల్లి, ప్రభాతవార్త: కరీంనగర్ నుండి లింగాపూర్ మధ్య బస్సు ట్రిప్పులు తగ్గించడం, నిర్ణీత సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ లింగాపూర్ సర్పంచ్ కాశెట్టి వీరేశం ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ డిపో1 మేనేజర్ విజయ మాధురికి వినతిపత్రం అందజేశారు. యథావిధిగా బస్సు సర్వీసులను నడిపి, నిర్ణీత సమయానికి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన డిపో మేనేజర్ వారం రోజుల్లో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ముంజ మధుకర్‌గౌడ్, మడిగెల తిరుపతి, అందె వెంకటేశం, జుంజుల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త: వెంగళాయిపేట గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూడూరి రాజారామ్, ఉపాధ్యక్షుడిగా గూడూరి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా గూడూరి నర్సయ్య, కార్యదర్శిగా అడిగోపుల మహేష్, కోశాధికారిగా కొక్కుల రాజు ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గాన్ని మండల పద్మశాలి సేవా సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం, ఉపాధ్యక్షుడు గాలిపెల్లి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి అందె వెంకటేశం, కోశాధికారి భోగ గోపికృష్ణ,



ధర్మపురి వార్త



ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

పెగడపల్లి, ప్రభాతవార్త: మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న పెగడపల్లి జెడ్పీహెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు మాచర్ల పరమేశ్వర్‌ను దోమలకుంట గ్రామ సర్పంచ్ బండారి మనవ్వ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై దోమలకుంట ఎంపీపీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పరమేశ్వర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో డీఎల్‌డీఏ జిల్లా గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎల్. నర్సయ్య,పెగడపల్లి మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాల అంజయ్య, ఉపసర్పంచ్ కాకల సతీష్, వార్డు సభ్యుడు ఎల్లంకి గోపాల్, మాజీ సర్పంచ్ దేశెట్టి లక్ష్మీరాజ్యం, ఎల్లంకి లక్ష్మయ్య, తోట మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారీ గణపతికి చెట్ల అడ్డంకి



గొల్లపల్లి, ప్రభాతవార్త : చొప్పదండి పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన యూత్ సభ్యులు జగిత్యాల నుంచి గొల్లపల్లి మీదుగా భారీ గణపతి విగ్రహాన్ని చొప్పదండికి తరలిస్తుండగా శ్రీరాములపల్లి సరి హద్దులో రవాణా ఇబ్బందులు ఎదురయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా భారీ చెట్ల కొమ్మలు అల్లుకుని ఉండటంతో విగ్రహాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాకపోవడంతో రెండు రోజులుగా రహదారి పక్కన నిలిపివేశారు.చెట్ల కొమ్మలను జేసీబీ సాయంతో తొలగించే ప్రయత్నం చేయగా స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రత్యామ్నాయ మార్గాన్ని అన్వేషించారు. చివరకు మంగళవారం విగ్రహానికి ఇరువైపులా ఇనుప సలాకలతో రక్షణ కవచం ఏర్పాటు చేసి, క్రేన్ సహాయంతో చెట్లకు ఎలాంటి నష్టం కలగ కుండా జాగ్రత్తగా తరలించారు.జగిత్యాల నుంచి గొల్లపల్లి మీదుగా మరిన్ని భారీ గణపతి విగ్రహాలు తరలించే అవకాశం ఉన్నందున రవాణాకు ఇబ్బం దులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. భారీ విగ్రహాల ఏర్పాటుకు బదులు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆధ్యాత్మికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

గొల్లపల్లి, ప్రభాతవార్త: మండలంలోని శంకర్రావుపేట గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న మార్కండేయ మహర్షి దేవాలయానికి వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శంకు మొగరానికి నదీజలాలు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, వేదమంత్రోచ్ఛారణల మధ్య శంకు మొగరాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం మార్కండేయ మహర్షి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వడ్లకొండ లక్ష్మీరాజం, కోశాధికారి ఎనగందుల జలంధర్, స్థానిక సర్పంచ్ గోలి గంగారెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం రంజిత్, మాజీ సర్పంచ్ సరసాని తిరుపతిరెడ్డి, సంఘం కార్యవర్గ సభ్యులు కుల పెద్దలు, గ్రామస్థులు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.



పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం గోదాంను మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, గోదాం భద్రత, రక్షణకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికలను ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల భద్రతకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై కూడా ఆరా తీశారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం ఈవీఎం గదులు, వీవీప్యాట్ గదుల్లో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులతో పరిశీలించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, అర్బన్ తహసీల్దార్ రాం మోహన్, ఎన్నికల పర్యవేక్షకులు జ్యోతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు పాల్గొన్నారు.

సింగరేణిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసింది
డీసీఎల్‌సీ, సీఎండీకి టీబీజీకేఎస్ వినతి
ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్.. 22న విచారణ





గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘాల రెండేళ్ల కాలపరిమితి ముగిసినందున వెంటనే కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి కోరారు. ఈ మేరకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (కేంద్ర), సింగరేణి సీఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు.రెండేళ్ల గడువు పూర్తి: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు 2023 డిసెంబరు 27న రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరిగాయని తెలిపారు. అదే రోజు ఎన్నికల ఫలితాలు, గుర్తింపు పొందిన సంఘం వివరాలను డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (హైదరాబాద్) కార్యాలయం ప్రకటించిందన్నారు. అయితే యూనియన్ల అంతర్గత అంశాల కారణంగా గుర్తింపు, ప్రాతినిధ్య హోదా పత్రాలు 2024 సెప్టెంబరు 9న అందాయని పేర్కొన్నారు. ఆ తేదీ నుంచి లెక్కించినా రెండేళ్ల కాలపరిమితి సెప్టెంబరు 8తో ముగిసిందన్నారు. ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కోరుతూ టీబీజీకేఎస్ తరఫున హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు రాజిరెడ్డి తెలిపారు. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు రాగా.. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ తరఫు న్యాయవాది హాజరయ్యారు. అనంతరం విచారణను ఈ నెల 22కు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.అన్ని సంఘాలకు సమాన హోదా: సింగరేణిలో గత ఏడు దఫాలుగా కార్మిక సంఘాల ఎన్నికలు జరిగాయని, గత ఎన్నికలకు ముందు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ రెండేళ్ల కాలపరిమితితోనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారని తెలిపారు. ప్రజాస్వామ్య, పారదర్శక ప్రాతినిధ్య వ్యవస్థ కొనసాగేందుకు తక్షణమే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఎన్నికలు పూర్తై ఫలితాలు వెలువడే వరకు సంస్థలోని అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గణేష్ ఉత్సవాలకు పటిష్ఠమైన భద్రత

అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమన్వయంతో పనిచేయాలి
వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి
పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త: గణేష్ చతుర్థి పర్వదినం సందర్భంగా ఈ నెల 14న ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలు, 25న నిర్వహించే గణేష్ విగ్రహాల నిమజ్జనంతో ముగియనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లకు చెందిన హిందూ మత పెద్దలు,గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన కాన్ఫరెన్స్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ: ప్రతి పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ నెల 14న గణేష్ చతుర్థి, 25న గణేష్ విగ్రహాల నిమజ్జనం ఉంటుందని, విగ్రహాల ఏర్పాటు నుంచి మండపాల నిర్వహణ,విగ్రహాల రవాణా,భక్తుల రద్దీ నియంత్రణ, శోభాయాత్ర, నిమజ్జనం వరకు ప్రతి దశలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ పోలీస్ శాఖ గణేష్ మండపాల వివరాలను సేకరించి,వాటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసే మండపాలు, విగ్రహం ఎత్తు, వాహనాల ఎత్తు, నిర్వాహకుల వివరాలు, శోభాయాత్ర రూట్, నిమజ్జనానికి ఉపయోగించే వాహనాలు తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పూర్తి వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సీపీ సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి మండపాన్ని జియోట్యాగింగ్ చేసి టీజీకాప్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. జియోట్యాగింగ్ ద్వారా సంబంధిత ఎస్‌హెచ్‌ఓల మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుంటుందన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా శోభాయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి, ఏర్పాట్లను పర్యవేక్షిస్తామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచాలని,ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషకర వాతావరణంలో నిర్వహించుకునేలా పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ అధికారులను ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రూపొందించిన రూట్ మ్యాప్‌ను తప్పనిసరిగా అనుసరించాలని, పోలీసులకు శాంతి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సీపీ కోరారు. పండుగలో ఆనందం వెల్లివిరియాలి... విషాదానికి తావుండకూడదు. అందరం సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించుకుందామని సీపీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏసీపీలు ఏ. వెంకటేశ్వర్లు, టీ.ప్రవీణ్ కుమార్, రామగుండం సీఐ కృష్ణ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు భూమేష్, చంద్రశేఖర్, సంధ్యారాణి, మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



హైడ్రాకు మంచి స్పందన..

కొండగట్టు అంజన్న సేవలో హైడ్రా కమిషనర్ రంగనాథ్

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హైడ్రా కమిషనర్ ఏ వి.రంగనాథ్ తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో ఈవో అంజన రెడ్డి, ఆలయ అర్చకులు హైడ్రా కమిషనర్ కు సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు, అనంతరం శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించారు, అనంతరం ఆయనకు శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి ఆశీర్వచనాలను అర్చకులు అందజేశారు, కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, ఉప ప్రధానార్చకులు చిరంజీవ స్వామి, ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి, మల్యాల సిఐ రాజ్ కుమార్, మల్యాల, కొడిమ్యాల ఎస్సైలు సందీప్, నరేష్ కుమార్ పాల్గొన్నారు, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాదులో చెరువులు ప్రభుత్వ స్థలాలు ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం హైడ్రా చేపడుతున్న చర్యలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, ఇప్పటివరకు హైడ్రా చర్యల మూలంగా సుమారు లక్షన్నర కోట్ల విలువైన స్వాధీనం భూములను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు,

సీరత్ ఎ ముస్తఫా, ఇస్లామ్ ఎ ఉమ్మత్‌పై సభ

మగ్రిబ్ నమాజ్ అనంతరం కార్యక్రమం మహిళలకు రామగుండంలో ప్రత్యేక సభ

గోదావరిఖని, ప్రభాతవార్త: ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవిత సందేశం, సమాజ సంస్కరణపై అవగాహన కల్పించేందుకు జమియత్ ఉలేమా రామగుండం మండల్ ఆధ్వర్యంలో ఈ నెల 9న సీరత్ఎ ముస్తఫా, ఇస్లామ్ఎఉమ్మత్ సభ నిర్వహించనున్నారు. ఎన్‌టీపీసీ కృషానగర్‌లోని మసీద్ మహబూబియాలో మగ్రిబ్ నమాజ్ అనంతరం కార్యక్రమం జరుగుతుంది. హైదరాబాద్‌లోని మద్రసా దారుల్ ఉలూమ్ రషీదియా నిర్వాహకుడు మౌలానా ముఫ్తీ అహ్మదుల్లాహ్ నిసార్ ఖాసిమీ నక్ష్‌బందీ ముజద్దిదీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారు. జమియత్ ఉలేమా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మౌలానా లాయిఖ్ ఉల్లాహ్ ఖాసిమీ అధ్యక్షత వహిస్తారు. ఖలీల్ ఖాన్ పర్యవేక్షణలో, హాఫిజ్ అబ్దుల్ కరీమ్ ఆధ్వర్యంలో సభ జరుగుతుంది. మహిళల కోసం రామగుండంలోని మసీద్ ఒమర్ ఫారూఖ్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. సభకు హాజరయ్యే వారికి భోజన సదుపాయం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

అంతర్గాం, ప్రభాత వార్త : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం అంతర్గాం మండల పరిధిలోని సోమనపల్లి, పాలకుర్తి మండలం లోని గుడిపెల్లి గ్రామాలను సందర్శించి ఈ మేరకు మాట్లాడారు. సర్ ఎస్. ఐ.ఆర్.నోటీసుల పై విచారణ ప్రక్రియ ను సమర్థవంతంగా నిర్వహించాలని బి ఎల్ ఓ లు సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం భూముల రీ సర్వే ప్రక్రియ ను పరిశీలించి రెవిన్యూ అధికారుల కు, సర్వేయర్ లకు పలు సూచనలు చేశారు. భూముల రీ సర్వేతో అనేకమైన భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్న నేపథ్యం లో భూముల రీ సర్వే ను పారదర్శకంగా రైతుల సమక్షం లోనే నిర్వహించాలని పేర్కొన్నారు. భూముల రీ సర్వే సమయం లో సంబంధిత రైతులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమం లో కలెక్టర్ వెంట స్థానిక అంతర్గాం తహసీల్దార్ పడాల ప్రసాద్ రావు, నాయబ్ తహసీల్దార్ తిరుపతి, సర్వేయర్ లలిత, సోమనపల్లి సర్పంచ్ బాపు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



గ్రామీణ తపాలా జీవిత బీమా కూలీలకు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు వరం

జమ్మికుంట పోస్ట్ మాస్టర్ మహేందర్...



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ గల గ్రామీణ తపాలా జీవిత బీమా వ్యవసాయ కూలీలకు,చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు వరం అని జమ్మికుంట పోస్ట్ మాస్టర్ యు మహేందర్ అన్నారు. పెద్దపల్లి సూపరింటెండెంట్ వి హనుమంతు ఆదేశానుసారం సెప్టెంబర్ 10,11 తేదీలల్లో గ్రామీణ ,అర్బన్, సెమీ అర్బన్ ప్రజల కొరకు ప్రత్యేక భీమా డ్రైవ్ ఉద్యోగులకు, పట్టభద్రులకు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు గరిష్టంగా 50 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పించారని తెలిపారు.ప్రీమియం చెల్లించిన వారం రోజుల్లో పాలసీ పాసుబుక్ పాలసీ బాండ్ ఇంటివద్దకే వస్తుందని తెలిపారు. జీవిత బీమా రక్షణ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక బాధ్యత ధ్యేయంగా గ్రామీణ తపాలా జీవిత బీమా రూపొందించబడిందనీ అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, గిగ్, పారిశుధ్య, నిర్మాణరంగ కార్మికులు, చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు, వలస కార్మికులకు, కిరాణా వర్తకులకు, రోడ్లపైన కూరగాయలు, పండ్లు అమ్మే వర్తకులకు, టిఫిన్ సెంటర్లు నిర్వహించే చిన్న వ్యాపారులకు ఈ గ్రామీణ తపాలా జీవిత భీమా ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందనీ ఆయన తెలిపారు.



వినాయక మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి...

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; వినాయక మండపాల నిర్వాహకులు అధికారులు సూచించిన నియమాలు పాటించి పలు జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట పట్టణ పరిధిలో రానున్న వినాయక చవితి పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వహకులతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), ఏసిపి మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో ఏర్పాటు చేయనున్న మండపాల నిర్వాహకులు పోలీస్ స్టేషన్ లో, కరెంట్ ఆఫిస్ లో తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు మీయొక్క మండపాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించిన గణనాధుని నిమర్జన ఊరేగింపు తొందరగా ప్రారంభించి అందరూ మీ మీ యొక్క గణనాధుని దర్శించుకుని ఉండాలని అందరూ సంతోషకరమైన వాతావరణంలో నిమర్జనం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు,ఏసీపి మాధవి, సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్, ఎస్సై,మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, తహసిల్దార్ గడ్డం సుధాకర్,సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, కరెంట్ డిపార్మెంట్ ఏఈ,ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఐపీఎస్ పుల్లా కర్ణాకర్‌కు ఘన సన్మానం

కమలాపూర్: ప్రభాత వార్త. : కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఇటీవల ఐపీఎస్‌గా పదోన్నతి పొందిన పుల్లా కర్ణాకర్ ని ఘనంగా సన్మానించారు. ఆయన అభినందన సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి, ఉప్పల్ గ్రామ సర్పంచ్ రమనాగరాజు, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

కమలాపూర్: ప్రభాతవార్త.మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్‌లో మండల స్థాయి బాలబాలికల టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, సర్పంచ్ పబ్బు సతీష్, ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ, ఖోఖో క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, సెల్ ఫోన్లకు బానిసలు కావద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నవీన్, ఎస్సై దిలీప్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయు లు శివకుమార్, మండలంలోని పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



బీసీ హాస్టల్‌లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: జమ్మికుంట పట్టణంలోని బీసీ హాస్టల్‌ను 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న అల్పాహారం, భోజనం తదితర



వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి చదువుకు సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం హాస్టల్‌లోని 50 మంది విద్యార్థులకు భోజనం చేసేందుకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ మాట్లాడుతూ తమ హౌసింగ్ బోర్డు ప్రజల ఆశీస్సులతో విద్యార్థి దశ నుంచే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, తమ వంతుగా పేద ప్రజలకు, విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ప్రజాప్రతినిధులుగా సేవలందించే అవకాశం లభించిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు, విద్యార్థులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ నరేష్, స్వరాజ్, రాజేష్, ఇమ్రాన్ లతో పాటు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎం రవీంద్రనాథ్‌కు ఆత్మీయ వీడ్కోలు

నూతన డీఎం దయాకర్‌కు ఘన స్వాగతం



హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న వి. రవీంద్రనాథ్‌కు ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయనను శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా సాగనంపారు. ఇదే క్రమంలో హుజూరాబాద్ డిపో నూతన డీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దయాకర్‌కు ఆర్టీసీ సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వీడ్కోలు, స్వాగత కార్యక్రమంలో ఏఏంఎఫ్ సమ్మయ్య, సిఐ సూపరింటెండెంట్ మహమ్మద్, సెక్యూరిటీ హెడ్ గార్డ్ రవీందర్ రెడ్డి, చక్రపాణి, తిరుమలేశ్, టీఎస్ సింగ్, కిషోర్, టి. శ్రీనివాస్, అశోక్ బాబు, పీఎస్ రెడ్డి, రెడ్డి, పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



ఆబాది జమ్మికుంట రైతు వేదికలో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి సౌజన్యంతో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ రెండవ రోజు శిక్షణ కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యం పంట ఆరోగ్యం ఏ విధంగా అయితే ప్రధానమైనవో నేల ఆరోగ్యం కూడా అలానే చాలా ముఖ్యమైన అంశమని తెలిపారు. ప్రకృతి సేంద్రియ పద్ధతులు చేయడం వలన బాగుంటుందనీ భావితరాలకు మంచి నేల అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులు సేంద్రియ పద్ధతులను అవలంబించి కృత్రిమ ఎరువుల వాడకాన్ని క్రమంగా తగ్గించి నాణ్యమైన దిగుబడులను సాధించాలని కోరారు. జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఏడు సన్న వరి రకాలను సాగు చేస్తున్న రైతులు విత్తనాన్ని డీలర్ వద్ద కొనుగోలు చేసి ఉంటే వారి వివరాలు డీలర్ వద్ద ఆన్లైన్ లో నమోదు అయినదా లేదా అన్నది నిర్ధారించుకోవాలనీ, సొంత విత్తనం వాడిన రైతులు డిక్లరేషన్ ప్రతి తో సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారినీ సంప్రదించాలని కోరారు. రానున్న యాసంగిలో వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలైనా కంది, పెసర, మినుము, అలసందలు ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజెర్ యాప్ ఫార్మర్ రిజిస్ట్రీ కి అనుసంధానంలో పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, సాయి కుమార్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి 5వేల వడలతో అభిషేకం



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలో గల శ్రీ అభయాంజనేయ స్వామికి 5,000 వడలతో ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారిని 5000 వడలతో అలంకరింపజేశారు. ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. జమ్మికుంట శ్రీ శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన భజనలు భక్తులను అలరింపజేశాయి.

దళిత స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు హేయం

చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి




జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: దళితుడైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి తీవ్రంగా ఖండించారు. శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించకుండా, రోడ్లపై పోలీసులపై దాడికి యత్నించిన బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నందుకు స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. దమ్ముంటే అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చల్లో పాల్గొనాలి కానీ, ఇలా చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రజల్లో అభాసుపాలు కావడం సరికాదన్నారు. మానుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని వంతడుపుల కస్తూరి డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలి

వేములవాడ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించిన ముగ్గురు సర్పంచులు

సానుకూలంగా స్పందించిన డీఎంవేములవాడ రూరల్, ప్రభాత వార్త:గ్రామీణ ప్రాంతాల ప్రయాణికులు మరియు భక్తుల రవాణా కష్టాలను తీర్చడానికి ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ వేములవాడ రూరల్ పరిధిలోని మూడు గ్రామాల సర్పంచులు మంగళవారం వేములవాడ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.అచ్చన్నపల్లి, బాలరాజుపల్లి, వెంకటంపల్లి గ్రామాల సర్పంచులు ఒకతాటిపైకి వచ్చి, తమ ప్రాంతాల మీదుగా వివిధ రూట్లలో బస్సులు నడపాలని డిపో మేనేజర్ గారిని కోరారు. ముఖ్యంగా వేములవాడ నుండి కోరుట్లకు వెళ్లే బస్సులను చెక్కపల్లి, అచ్చన్నపల్లి, బాలరాజుపల్లి, వెంకటంపల్లి మరియు నర్సింగాపూర్ గ్రామాల మీదుగా నడిపించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఈ రూట్లలో సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు లేఖలో పేర్కొన్నారు. ఆటోలపై ఆధారపడటం వల్ల సమయం వృథా కావడమే కాకుండా ఆర్థికంగా భారం పడుతోందని వివరించారు.ప్రధానంగా



కోరిన రూట్లు:.. వేములవాడ – అచ్చన్నపల్లి – బాలరాజుపల్లి – వెంకటంపల్లి మీదుగా నల్లగొండ, కొండగట్టు, జగిత్యాల రూట్... వేములవాడ – అచ్చన్నపల్లి – బాలరాజుపల్లి – వెంకటంపల్లి మీదుగా చందుర్తి, రుద్రంగి, పొసానిపేట, కోరుట్ల రూట్.ఈ వినతిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. సదరు రూట్లలో వెంటనే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సాధ్యమైనంత త్వరగా బస్సు సర్వీసులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటంపల్లి సర్పంచ్ ఆవునూరి లక్షి మ్మ-చిన్న నరసయ్య, అచ్చన్నపల్లి సర్పంచ్ నమలికొండ శంకర్, బాలరాజుపల్లి సర్పంచ్ నేదూరి ప్రేమలత-నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయిన్ పల్లి రైతు వేదికలో 30 మంది రైతులకు శిక్ష బోయిన్ పల్లి

బోయినపల్లి రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో 30 మంది రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ప్రస్తుత కాలంలో వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పులు, వర్షపాతం లోపం లేదా అధిక వర్షాలు, ఉష్ణోగ్రతల పెరుగుదల, నీటి లభ్యతలో మార్పులు తదితర అంశాలు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చుకోవాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమంలో వివరించారు.రైతులకు ఇచ్చిన ముఖ్య సూచనలువాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని రైతులకు తెలియజేసారు.పంట పెట్టుబడి వ్యయాన్ని తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, పర్యావరణ



పరిరక్షణ మరియు రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి మరియు ఆత్మ సభ్యులు గుడి శ్రీనివాసరెడ్డి గుంటి తిరుపతి పొలె పద్మ ,చంద్రగిరి తిరుపతి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్, కోరం సింగల్ విండో చైర్మన్ మమత రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ సాయి కుమార్ ,మండల వ్యవసాయ అధికారి ప్రనిత ,ఉద్యాన అధికారి లోకేష్ ,ఏ ఈ ఓ లు రవళి ,హరీష్ లక్ష్మ ణ్ ,రైతులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి.

.ఎస్పీ మహేష్ బి. గితే

వేములవాడ ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. వేములవాడలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాన్ని గణేష్ పోర్టల్-2026లో నమోదు చేయడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ప్రజా రవాణా, అత్యవసర వాహనాలకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలన్నారు. శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ సూచించిన రూట్ మ్యాప్‌ను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.మండపాలు, శోభాయాత్ర, నిమజ్జనం



సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రి 10 గంటల వరకు రెండు చిన్న స్పీకర్లకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు, నిర్ధారణ లేని సమాచారాన్ని ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంటుందని తెలిపారు. విద్యుత్, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉత్సవాల సందర్భంగా పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో డయల్112కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, సీఐలు, ఎస్ఐలు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన కొట్టేపల్లి నరేష్ మహేష్, వయస్సు 35 సంవత్సరాలు, జగ్గరావుపల్లి గ్రామం, బోయినపల్లి మండలం,ను బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. నిందితుడు తనకు వ్యక్తిగత రుణాలు ఇప్పించే పరిచయాలు ఉన్నాయని, సైమన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా రూ.3,00,000/ వరకు వ్యక్తిగత రుణం ఇప్పిస్తానని నమ్మించి, రుణం ప్రాసెసింగ్, ఇతర ఖర్చుల పేరుతో బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

విలాసాగర్ గ్రామానికి చెందిన గంగిపెల్లి సంతోష్ మరియు అతని బంధువు నుంచి మొత్తం రూ.40,950/ వసూలు చేసి, అనంతరం రుణం ఇప్పించకుండా, తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు తేలింది. అంతేకాకుండా, ఇదే నిందితుడు వంతడుపుల గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులను కూడా ఇదే విధంగా వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేయగా,

ఈ విషయమై ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కావున, సదరు నిందితుడి చేతిలో ఇదే విధంగా మోసపోయిన బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే, ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయవలసిందిగా తెలిపారు .బాధితుల ఫిర్యాదులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని బోయినపల్లి ఎస్.ఐ. ఎన్. రమాకాంత్ తెలిపారు. ళీ

పట్టుపురుగుల పెంపకంతో మహిళలకు పట్టు బాట.

.మహిళలకు. రైతులకు అవగాహ



ప్రభాతవార్త కోనరావుపేట

రేషమ్ మేరా అభిమాన్ 2.0 ప్రచారంలో భాగంగా సోమవారం కొనరావుపేట మండల కేంద్రంలో పట్టుపురుగులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్మగ్ధ రెడ్డి మాట్లాతు "పంట వైవిధ్యీకరణ మరియు మహిళా సాధికారతలో పట్టుపురుగుల పెంపకం" . ఏడాది పొడవునా అధిక ఆదాయం పొందే అవకాశాలు, ప్రభుత్వం అందించే సబ్సిడీలపై వివరించారు. రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టి ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కాశీరాం, స్వామి, మల్లేష్ యాదవ్ , శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లికార్జున జి డాక్టర్ జి. రాఘవేందర్ ఉపసర్పంచ్ జింక రేవతి కరుణాకర్ ఎస్ఓ జగన్

..సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి.



.ప్రభాత వార్త కోనరావుపేట

టీజీ జెఏసి ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీజీ జేఏసీజిల్లా నాయకులు దుమాల రామనాథ్ రెడ్డి, బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కొనరావుపేట మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఒకరోజు ముందుగానే సిఎల్ పెట్టుకుని సెప్టెంబర్ 10న హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలనిపెండింగ్ డిఎ లను మంజూరు సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని, పెన్షనర్ల బెనిఫిట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బివీ 25ను సవరించాలని, బివీ 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్లు గౌడ్, గాజంగి విష్ణు, సంజీవ్, సంతోష్, రహీం, అంజయ్య, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ కు వెంటనే క్షమాపణలు చెప్పాలి

చిగురుమామిడిలో కాంగ్రెస్ నాయకుల డిమాండ్

చిగురుమామిడి, ప్రభాత వార్త

:తాతా మధు ఖబర్దార్, ఇప్పటికైనా స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణలు చెప్పు, లేదంటే ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల నాయకులు వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, నాయకులు సత్యనారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, నిలిగొండ కోటస్వామి హెచ్చరించారు. మంగళవారం వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎదుట స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే భేషరుతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. స్పీకర్ పై అసభ్యకర రీతిలో మాట్లాడిన ఎమ్మెల్సీ మధును వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ ధర్నా

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చేపట్టిన నిరసనల్లో భాగంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించాయి. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలన దాటినా హామీలు నెరవేర్చకుండా రైతులు, కార్మికులు, మహిళలను వంచించిందన్నారు. ప్రజాసమస్యలపై నిలదీసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులతో అడ్డుకోవడం, మహిళా ప్రజాప్రతినిధులపై దురుసుగా ప్రవర్తించడం దారుణమన్నారు. అసెంబ్లీని కౌరవసభలా మార్చారని ఆరోపించారు.కార్యక్రమంలో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి



రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచకపోతే పోరు ఉధృతం
పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్

సమస్య పరిష్కారానికి కలెక్టర్‌కు వినతిపత్రం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:కాటన్ చీరలు నేసే పవర్‌లూమ్ కార్మికుల కూలి రేట్లను తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ అనుబంధ రాజన్న సిరిసిల్ల జిల్లా పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా వేతనాలు పెంచకుండా పవర్‌లూమ్ యజమానులు కార్మికుల శ్రమను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. కూలి పెంపు కోరుతూ కాటన్ చీరలు నేసే కార్మికులు, చిన్న తరహా ఆసాములు గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా యజమానుల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు.నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న



తరుణంలో, అరకొర వేతనాలతో కార్మికుల కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, యజమానులను పిలిపించి చర్చలు జరపాలని, కార్మికులకు న్యాయబద్ధమైన కూలి అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమాంటి ఎల్లారెడ్డి, నాయకులు శ్రీరామ్ సదానందం, సందుపట్ల పోచమల్లుతో పాటు కాటన్ చీరల కార్మికులు, ఆసాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

రైతాంగ సాయుధ పోరాట
వారోత్సవాలను విజయవంతం చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి

జక్కుల రమేష్ యాదవ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వామ్య, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక పోరాటమని సిపిఎం మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ పేర్కొన్నారు. వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కమ్యూనిస్టుల నాయకత్వంలోనే తెలంగాణలోని పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన



ఘనత దక్కుతుందన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీలు సహా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామని, 17వ తేదీ ముగింపు రోజున సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, తాటికంటి రంజిత్ కుమార్, తూర్పాటి నాగరాజు, కొప్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో
సర్కార్ నిరక్ష్యం

10న ఎల్బీ స్టేడియంలో ఛలో హైదరాబాద్ మహా ధర్నా

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త

:ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిరక్ష ్యం వహిస్తోందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్ర) జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో టాప్ర స్థానిక యూనిట్ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షతన ఓ సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ... జూలై 2023 నుంచి నూతన పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల మంజూరుతో పాటు కొత్త ఈహెచ్ఎస్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో తలపెట్టిన ఖిఛలో హైదరాబాద్ మహా ధర్నాఖిను జయప్రదం



చేయాలని పిలుపునిచ్చారు.

సమస్యల సాధన కోసం గత నెల 27న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సర్కార్ మొండి వైఖరి వీడి స్పందించకపోతే, భవిష్యత్తు పరిణామాలకు పూర్తి బాధ్యత వహించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈనెల 10న జరిగే మహా ధర్నాకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో టాప్ర హుజూరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, ప్రతినిధులు టి. కనుకయ్య, బి. వెంకటయ్య, డి. హరి కిషన్, ఎం. మొగిలయ్య, సిహెచ్ మల్లారెడ్డి, జి. సాంబయ్య, జి. బుచ్చి రాజం, శబ్ద ప్రకాష్, రవీందర్ రెడ్డి, జి. గంగయ్య, జి. స్వామి రెడ్డి, యు. రాజేశం, ఎన్. రాజిరెడ్డి, సిహెచ్ సమ్మిరెడ్డి, సురేష్ బాబు, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



అంజనేయ స్వామికి 5,000 వడలతో అభిషేకం, అర్చనలు..



.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలో గల శ్రీ అభయాంజనేయ స్వామికి 5,000 వడలతో ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డింగరి హరికృష్ణమా చార్యులు ఆధ్వర్యంలో స్వామివారిని 5000 వడలతో అలంకరింపజేశారు.ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. జమ్మికుంట శ్రీ శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన భజనలు భక్తులను అలరింపజేశాయి

గ్రామీణ తపాలా జీవిత బీమా కూలీలకు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు వరం...

..జమ్మికుంట పోస్ట్ మాస్టర్ మహేందర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ గల గ్రామీణ తపాలా జీవిత బీమా వ్యవసాయ కూలీలకు,చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు వరం అని జమ్మికుంట పోస్ట్ మాస్టర్ యు మహేందర్ అన్నారు.పెద్దపల్లి సూపరింటెండెంట్ వి హనుమంతు ఆదేశానుసారం సెప్టెంబర్ 10,11 తేదీలల్లో గ్రామీణ ,అర్బన్, సెమీ అర్బన్ ప్రజల కొరకు ప్రత్యేక బీమా డ్రైవ్ ఉద్యోగులకు, పట్టభద్రులకు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు గరిష్టంగా 50 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించారని తెలిపారు.ప్రీమియం చెల్లించిన వారం రోజుల్లో పాలసీ పాసుబుక్ పాలసీ బాండ్ ఇంటివద్దకే వస్తుందని తెలిపారు.గ్రామీణ, సెమీ అర్బన్, అర్బన్ ప్రజలకు జీవిత బీమా రక్షణను అందించేందుకు భారత తపాల శాఖ అర్హత ప్రమాణాలను విస్తరించిందనీ పి ఎల్ ఐ డైరెక్టరేట్ ఆర్డర్ నెంబర్ 92/1 /2023 లి1 తేదీ 14 8 26 కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి సహాయ మంత్రి శ్రీపెమ్మసాని చంద్రశేఖర్ సందేశానుసారం గ్రామీణ తపాలా జీవిత భీమాకి ప్రస్తుత ఉన్న అర్హతలు మరింత విస్తృత పరిచి తక్షణం అమల్లోకి తీసుకొచ్చారనీ అన్నారు. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ ఖాతా లేదా భారతదేశంలోని ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంకులో సేవింగ్ ఖాతా కలిగి ఉన్న అర్బన్ సెమీ అర్బన్ ప్రజలకు కూడా అదనపు అర్హత ప్రమాణంగా ఈ సవరించిన నిబంధనలు తక్షణ ప్రభావంతో అమలులోకి వచ్చాయనీ తెలిపారు.గ్రామీణ తపాలా జీవిత బీమా ద్వారా పాలసీ నిబంధనలకు అనుగుణంగా,ఆన్లైన్ ప్రీమియం పేమెంట్ , సంవత్సరం ప్రీమియం అడ్వాన్స్ చెల్లెస్తే 2!! రిబేట్, నామినేషన్ ఎప్పుడైనా మార్చుకునే అవకాశం , భారత దేశంలోని ఎ తపాలా కార్యాలయంలో నైనా ప్రీమియం చెల్లించు కునే అవకాశం, 3 సంవత్సరాల తర్వాత రుణ సౌకర్యం పొందే అవకాశం ఉంటుందనీ,గ్రామ సంతోష్, గ్రామ సురక్ష, గ్రామ సువిధ ,గ్రామ సుమంగల్ ,గ్రామ ప్రియ ,బాల జీవన్ బీమా వివిధ ఆర్పిఎల్ఐ పథకాలు అనుగుణంగా ప్రజలకు వారి వయస్సు ,అర్హత ఆధారంగా అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు. జీవిత బీమా రక్షణ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక బాధ్యత ద్యేయంగా గ్రామీణ తపాలా జీవిత బీమా రూపొందించబడిందనీ అన్నారు.ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, గిగ్, పారిశుధ్య, నిర్మాణరంగ కార్మికులు, చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు, వలస కార్మికులకు, కిరాణా వర్తకులకు, రోడ్లపైన కూరగాయలు, పండ్లు అమ్మే వర్తకులకు, టిఫిన్ సెంటర్లు నిర్వహించే చిన్న వ్యాపారులకు ఈ గ్రామీణ తపాలా జీవిత భీమా ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందనీ ఆయన తెలిపారు.